# ఏడువేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 5, మార్చి, 2023 16 పేజీలు


# బండ బాదుడు




- భారంగా పరిణమించిన గ్యాస్ ధరల పెంపు
- సబ్సిడీల ఎత్తివేతతో అందని నగదు బదిలీ
- నేడు ఆందోళనలకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్

గ్యాస్ ధరలు పెంచుతూ పోతూ కేంద్ర ప్రభుత్వం పేదల ప్రజల నడ్డి విరుస్తోంది. కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా దశల వారీగా గ్యాస్ ధరలు పెంచుతుండడంతో రాజకీయ పక్షాలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరలు తగ్గించాలని ఆందోళనలు చేస్తున్నారు. మహిళలు సైతం స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఆందోళనలో పాల్గొంటున్నారు. సామాన్య ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. గృహ అవసరాలకు సంబంధించిన 14.2 కేజీల సిలిండర్‌పై తాజాగా కేంద్ర ప్రభుత్వం రూ. 50 పెంచగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించే 19 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ. 350.50 పెంచడంతో ప్రజలపై భారం పడింది. అంతే కాకుండా గ్యాస్‌పై సబ్సిడీలు ఎత్తివేయడంతో నగదు బదిలీ కూడా కొంత కాలంగా అందడం లేదని గ్యాస్ వినియోగదారులు అంటున్నారు.

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

2లో...





## మాయ మాటలతో
# కేసీఆర్ గారడి
## మాజీ ఎంపీ పొంగులేటి



ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్ : మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బిఆర్ఎస్‌పై విమర్శల స్వరం పెంచారు. ప్రతి మండలంలో క్యాంపు కార్యాలయాల ప్రారంభం పేరుతో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ఆ సమావేశాలలో బిఆర్ఎస్‌పై అదేవిదంగా కేసీఆర్ పైన ఘాటైన విమర్శలు చేస్తున్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పట్టున్న పొంగులేటి ఉమ్మడి వరంగల్ జిల్లాపై కూడా దృష్టి కేంద్రీకరించారు. అందులో బాగంగానే మహబూబాబాద్ జిల్లాలో ఉన్న బయ్యారం మండల కేంద్రంలో శనివారం క్యాంపు కార్యాలయం ప్రారంభం సందర్బంగా భారీ జనసమీకరణ చేసి తన బలమెంతో చూపారు. కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మోసగాడని, ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కాడని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలు అమలు చెయ్యని మోసకారి కేసీఆర్ అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమరుల కుటుంబాలను విస్మరించాడు.

# ఏసీబీ దాడులతో ఏజెన్సీలో కలకలం..?

- మొన్న డీఈ, ఏఈలు.. నిన్న సర్వేయర్
- ఐటిడిఏలో ఇద్దరు తిమింగలాలపై ఏసీబీ నజర్
- అటవీ శాఖ వైల్డ్‌లైఫ్‌లో పెద్ద తిమిలగం చిక్కనుందా..?
- ఏసీబీ కత్తికి పదును పెడితేనే ఐటిడిఏలో అవినీతి డొంక కదులుతుంది
- ఆర్‌డబ్ల్యూఎస్, భగీరథ పనుల్లో అవినీతి బాగోతం

తాడ్వాయి, ప్రభాతవార్త : ఉన్నటుండి ఏసీబీ అధికారులు ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న అవినీతి అధికారులు పట్టుబడటం జరుగుతంది. వరుసగా నెల వ్యవధిలోనే ఏటూరునాగారం ఏరియాలో రెండు సంఘటనలు జరగడం ఉక్కిరిబిక్కిరి చేసింది. రెవెన్యూ శాఖలో సర్వేయర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి ఏసీబీకి పట్టుబడటం ఏజెన్సీలో కలకలం రేపింది. మునుపెన్నడూ లేని విధంగా ఐటిడిఏలోని ఇంజనీరింగ్ విభాగంపై దృష్టి పెట్టిన ఏసీబీ అధికారుల బృందం వారం రోజులుగా వెంబడించి కూపీ లాగినట్లు తెలిసింది.

# క్యాంపు కార్యాలయం ప్రారంభం
## ప్రారంభించిన పొంగులేటి, కోరం



బయ్యారం మార్చి4 ప్రభాతవార్త మండలకేంద్రంలో శనివారం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరం కనకయ్యలు క్యాంపు కార్యాలయంను ప్రారంబించారు. బిఆర్ఎస్‌తో తెగతెంపులు చేసుకున్న పొవగులేటి, భద్రాద్రి కొత్తగూడెం జడ్‌పి చెర్మన్ కోరం కనకయ్యలు సొంతగానే క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పొంగులేటి కోరంలు ఏపార్టీలోకి వెళ్లుతారోగాని ముందుగా పొంగులేటి కోరంల పేరుతో బయ్యారం గార్లమండలాలలో క్యాంపు కార్యాలయాలను తెరిచారు.

# మాయ మాటలతో కేసీఆర్ గారడి



(మొదటి పేజీ తరువాయి..)

ఉద్యోగాలను విస్మరించాడన్నారు. నిరుద్యోగభృతిని మరిచిపోయాడు, లక్షరూపాయల రుణమాఫీ చెయ్యలేదు, డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇవ్వలేదు. ఇంటికో ఉద్యోగం అన్నాడు గాలికి వదిలేశాడు, కెజీ టూ పిజీ ఉచితవిద్య అన్నాడు దానిజాడే లేదు, దళితులకు 3ఎకరాలు అన్నాడు ఇచ్చిందీ లేదు చివరికి దళితబందు ఇస్తానని చెప్పి నామమాత్రంగా ఇచ్చి వాళ్లను దగాచేస్తున్నాడన్నారు. ఇప్పుడు గిరిజన బందు అంటున్నాడు. ఇది ముందుకు సాగేపనేనా అని ప్రశ్నించాడు. కేసీఆర్‌వి అన్ని మాటలకే పరిమితం తప్ప ఆచరణలో అమలుకు నోచుకోలేదని అన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను బురడీ కొట్టించడంలో కేసీఆర్‌ది అందవేసిన చెయ్యని ఎన్నికలకు మందు అనేక వాగ్దానాలు చెయ్యడం అనతంరం విస్మరించడం 9ఏండ్లుగా అదేసాగుతుందని, అనేక శంకుస్థాపనలు చెయ్యడం అభివృద్ధికి కోట్లనిదులు ప్రకటించడం చేస్తారు. అవి అన్నీ పేపర్లలోనే భద్రంగా దాచి ఉంటాయితప్ప అమలుకు నోచుకోవు. ఈ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. కేసీఆర్ నిజస్వరూపం ప్రజలకు అర్ధమైందని ఈసారి జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తెలంగాణ జనం బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే తన అడుగులు ముందుకు సాగుతాయని స్పష్టం చేశారు. తనను నమ్ముకున్న వారికితనతో కలిసి నడుస్తున్న వారంతా నా కుటుంబ సభ్యులేనని వారికి ఏ ఆపదవచ్చినా తాను ఉన్నానని భరోసా ఇచ్చాడు, ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లాలోని వివిద మండలాలనుండి వచ్చిన అభిమానులు, భద్రాద్రి కొత్తగూడెం జడ్‌పి చైర్మన్ కోరం కనకయ్య, గార్లజడ్‌పిటిసి, ఎంపీటిసిలు, సర్పంచ్‌లు బయ్యారం మండలంలోని సర్పంచ్‌లు ఎంపీటీసీలు, వార్డుసభ్యులతో పాటు వివిధ గ్రామాల నుండి భారిగా తరలివచ్చిన జనం పాల్గోన్నారు.

## క్యాంపు కార్యాలయం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

బయ్యారం లోపొంగులేటి కోరంలు ప్రారంబించగా ఈ కార్యక్రమంలో గార్లజడ్‌పిటిసి ఝూన్సీ, భూక్యా నాగేశ్వరరావు, మాజీరైతుబందు అద్యక్షుడు గుండావెంకటరెడ్డి, బయ్యారం మండల బిఅర్ఎస్ మాజీ అద్యక్షులు రెంటాలబుచ్చిరెడ్డి,మండల మాజీ రైతుసమన్వయకమిటి కన్వీనర్ రాచమల్ల నాగేశ్వరరావు, నందగిరి భద్రయ్య, పడగాలశ్రీను, వన్నం రామారావు, మాజీయంపిటిసి గోపాల్ నాయక్, బొగ్గారపు నాగేశ్వరరావు, కోడిఅరుణ్,పెద్దినేని వెంకటేశ్వరరావు, నద్దునూరి లింగయ్య, పుసులూరి వెంటేశ్వరరావు, పోతుగంటి సుమన్, సంకుసత్తిరెడ్డి, మండలనాగరాజు, పూసం రమేష్, సర్పంచ్‌లు పోలేబోయిన వెంకటేశ్వర్లు, వెంకటరమణ, బిజ్జస్వరూప, క్రిష్ణవేణి తదితరులుపాల్గోన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ ద్యేయం

### నగర మేయర్ గుండు సుధారాణి.. టీఎన్జీవో భవన్లో మేయర్‌కు సన్మానం



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

మహిళా సాధికారతే ప్రభుత్వ ద్యేయం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం హనుమకొండ నగరంలోని అలంకార్ జంక్షన్ వద్ద గల టీఎజ్జీవో భవన్‌లో టీఎస్‌జీవో సంఘం ఆధ్వర్యంలో ముందస్తుగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు పెద్ద పీట వేయడం జరిగిందని మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆరోగ్యశాఖ మెఫ్మా సిబ్బంది ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో కీలక భూమిక పోషిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8న అధికారికంగా నిర్వహించదలచిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఈ దఫా హన్మకొండలో కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు మహిళా ఉద్యోగులందరు సహకరించాలని మేయర్ కోరారు. అనంతరం టీఎస్‌జీవో సంఘం ఉద్యోగులు మేయర్‌కు పుష్పగుచ్చాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో అధ్యక్షులు ఆకుల రాజేదర్, కార్యదర్శి సోమయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ వేణు, కోశాధికారి రాజేష్, సెంట్రల్ యూనియన్ నాయకులు శ్యామ్,పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మరోసారి అగ్నికి ఆహుతైన జామాయిల్ తోటలు

**- 30 ఎకరాల జామాయిల్ దగ్ధం**

**- రూ.20 లక్షలు ఆస్తినష్టం**

చంద్రుగొండ, మార్చి 4 - ప్రభాతవార్త:

మండలంలో మరోసారి ఆకతాయిల చేష్టలకు 30 ఎకరాలకు పైగా జామాయిల్ తోటలు అగ్నికి ఆహుతైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ మండలం ఇమ్మడి రామయ్య బంజర్ గ్రామానికి చెందిన సుమారు ఏడుగురు రైతులకు సంబంధించిన 30 ఎకరాలకు పైగా జామారి తోటలు శనివారం మిట్టమధ్యాహ్నం ఒక్కసారిగా మంటల చెలరేగి చుట్టూ పక్కల ఉన్న తోటలకు మంటలు వ్యాపించడంతో పెదనద ఎత్తున మంటలు ఎగిసి పడటంతో మంటలు ఆర్పేందుకు వీలు లేకపోవడంతో ఎక్కువశాతం ఆస్తి నష్టపోయినట్లు రైతులు తెలిపారు. ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించినా పలితం లేకపోవడంతో చుట్టుపక్కల ప్రజలు నీటితో ఆర్పారు. అప్పటికే 30 ఎకరాలకు పైగా జామారి కాలి బూడిదైనట్లు తెలిపారు. ఇదిలా ఉండగా జామారి తోటలో ఒక్కసారిగా మంటలు రావడానికి కారణాలు ఆరా తీయగా మండలంలో జరుగుతున్న కొన్ని ఆసక్తికరమైన ఘటనలు బయట పడ్డాయి. మండలంలో చెడు వ్యసనాలకు బానిసలైన



యువత మత్తు పదార్ధాలకు అలవాటు పడిన పలువురు ఆ జామారి తోటలలోనే మద్యం, గంజాయి సేవిస్తున్నట్లు పలువురు రైతులు బహిరంగంగానే చెప్తున్నారు. ఆ సమయంలోనే సిగరెట్ పొడిని తొలగించి గంజాయి నింపి ఆ సిగరెట్ తాగుతూ పక్కనే పడేసిన అగ్గిపుల్లతో వచ్చిన మంటలకే ఈ సంఘటనలు జరిగి ఉంటుందని తెలుస్తుంది. ఆ ప్రాంతంలో యువత మద్యంతో పాటు మత్తు పదార్ధాలు సేవిస్తున్నట్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోలేదన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి ఆకతాయిలపై కన్నేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యువతకు, పశువుల కాపరులకు అవగాహన కల్పిస్తారని మండల ప్రజలు కోరుతున్నారు. జామారి తోటలు కాలిపోయి నష్టపోయిన రైతులు రాజబోయిన రమేష్, ఎర్రబోయిన నాగేశ్వరరావు, చిన్న అంజన్‌రావు, ఇమ్మడి అప్పారావు, నంబర్ కృష్ణతో పాటు నష్టపోయిన రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

# ఏసీబీ దాడులతో ఏజెన్సీలో కలకలం..?






(మొదటి పేజీ తరువాయి..)

తమ వెంట ఏసీబీ అధికారులు వెంబడిస్తున్నారనే విషయాన్ని డీఈ, ఏఈలు పసిగట్టలేక పోయారు. 20 ఏండ్ల కిందట ఇదే ఐటిడిఏ కార్యాలయంలో పనిచేస్తున్న ఈఈ కోటిరెడ్డి అప్పట్లో ఏసీబీకి పట్టుబడిన విషయం తెలిసిందే. చాలా మోస్ట్ సీనియర్ ఇంజనీర్ ప్రతిభ తెలివి తేటలు గల అతను ప్రజాప్రతినిధులు, పాత్రికేయుల్లోను కలెక్టర్ వద్ద మంచి పేరును సంపాదించారు. అలా ఉన్న ఉద్యోగస్తుడే పట్టుబడెను. చాలా కాలానికి ఇదే ఐటిడిఏలో ఇంజనీరింగ్ అధికారులు చిక్కడం కలకలం రేపింది. నెల గడవకముందే ఏటూరునాగారం పరిధిలో రెవెన్యూ శాఖలో సర్వేయర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి చిక్కడం మరొక సంచలనం అయ్యింది. ఇదిలా ఉండగా ఐటిడిఏలో పనిచేస్తున్న పలు శాఖల అధికారుల్లో గుబులు పుట్టిస్తుంది. ఇదే కార్యాలయంలో ఇంకా అవినీతి తిమింగలాలు ఉన్నారనేది ఏసీబీ చెవిన పడింది. ఓ ఇద్దరు పెద్ద తిమింగలాలే చిక్కుతారని తెలుస్తుంది. విద్యావిభాగంలో పెద్ద తిమిగలం కాగా మరొక సబ్ డివిజనల్ అధికారిగా పనిచేస్తున్న ఉద్యోగి అతడికి చేదోడు వాదోడుగా మెదలడం సాగిస్తున్నట్లు అందింనత దండుకోవడం బహిరంగ రహస్యమైంది. ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల దగ్గర చేతికి అందినంత తీసుకుని అక్రమ డిప్యూటేషన్‌లను ఇవ్వడం చర్చనీయాంశమైంది. ఈ విషయం పలు హై స్కూల్స్‌ల హెడ్‌మాస్టర్‌లు, టీచర్‌లు, పలు సంఘాల నాయకులు, ఐటిడిఏ పీవో దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిసింది. ఎవరూ తీసుకున్న గోతిలో వాళ్ళ పడతారన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా అటవీశాఖ వైల్డ్‌లేఫ్‌లో ఓ పెద్ద తిమింగలమే చిక్కనున్నట్లు ఏసీబీ దృష్టికి పోయినట్లు తెలిసింది. ఏసీబీ కత్తికి పదును పెడితేనే ఐటిడిఏలో అవినీతి డొంక కదిలేను అంటున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి, మంగపేట, ఏటూరునాగారం మండలంలో తాగునీరు పనులను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. తాడ్వాయి, కాటాపురం, ఇంద్రనగరం, రామారం, నార్లాపురం గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి నెలకొంది. ఏఈల, డీఈల దృష్టికి తీసుకువెళ్ళగా మండల సభలో సైతం గట్టిగానే నిలదీసారు. అయినప్పటికి ఫలితం లేకుండా పోయిందంటున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సైతం తాడ్వాయి వస్తే సర్పంచ్ సమస్యను చూపించారు. భగీరథ పనుల్లోను అవినీతి బాగోతం జరుగుతుంది. ఈ పనులను అధికారులు అసలు పట్టించుకున్న దాఖలాలు లేవని తెలిపారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్బిణీలకు సీమంతాలు

చంద్రుగొండ, మార్చి 4 - ప్రభాతవార్త:

మండల కేంద్రమైన చంద్రుగొండ ప్రాజెక్టు సీడీపీవో నిర్మలాజ్యోతి ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ రసూల్, కేజీబీవీ ప్రిన్సిపాల్ శాంతకుమారి, ఎంపీపీ పార్వతి, ఎంపీడీవో అన్నరపూర్ణ, ఎంపీటీజీ విజయలక్ష్మీ, చంద్రుగొండ సర్పంచ్ బాబురావు, ఐసీపీఎస్ అధికారి వినోద్‌కుమార్, సఖి కేంద్రం నుంచి సుభాషి, సునిత, వసంతలు పాల్గొని మహిళా దినోత్సవ విశిష్టతను వివరించారు. అంగన్‌వాడీ క్షేత్ర స్థాయిలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. లింగ వివక్షతను తగ్గించడం, బాల్య వివాహాలు అరికట్టడం, మహిళా హక్కుల గురించి, గృహ హింసను నిర్మూలించడం, బాలికల అక్రమ రవాణా అరికట్టడం, స్త్రీ పురుష సమానత్వం సాధించడం, తదితర వాటి గురించి వివరించారు. అనంతరం గర్బిణీలకు సీమంతాలు చేశారు. సూపర్‌వైజర్లు శకుంతల, రాణి, గంగాజలం, అరుణ, లక్ష్మీ, సుజాత, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నేడు నీట్ పీజీ పరీక్ష

సుజాతనగర్,ప్రభాతవార్త:

మండలంలోని అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో నీట్ పీజీ 2023 పరీక్షను ఆదివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని, 8.30 గంటలకు గేట్లు మూసేయడం జరుగుతుందని, ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నాం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని అన్నారు. మొత్తం 96 మంది పరీక్షకు హాజరుకానున్నారని, వారి కోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు పరీక్షల నిర్వాహకులు వెల్లడించారు.

# ఆలయ పున: నిర్మాణ పనుల కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే

**నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో కొలువైన శ్రీవెంకటేశ్వ రస్వామి దేవస్థాన పున:నిర్మాణం కోసం ఎమ్మెల్యే కోటి రూపాయల నిధులు మంజూరు ఇప్పించగా పనుల కరపత్రంను దేవస్థాన కమిటీ చైర్మన్ ఎర్రజగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శ న్‌రెడ్డి దంపుతుల చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లా డుతూ నర్సంపేట ప్రజలందరు ఆలయ పునర్మి ర్మాణంలో భాగస్వాములు కావాలని, తమ వంతు సహాయ, సహకారాలు, అందించాలని కోరా రు. తమవంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, నర్సంపేట మున్సిపాలిటీ చైర్మన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, నల్ల మనోహర్‌రెడ్డి, మెరుగు లక్ష్మణ్, బాబు, పురోహితులు, శ్రీరామచారి తదితరులు పాల్గొన్నారు.



# ఈతకు వెళ్లి విద్యార్థి శ్రీకాంత్ మృతి

**-పాఠశాల ముందు విద్యార్థి మృతదేహంతో తల్లిదండ్రుల ధర్నా**

**-ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

గోవిందరావుపేట మండలంలోని చల్వాయి మండల ప్రాథమిక పాఠశాలకు చెందిన అల్లం రిశాంత్ శనివారం గ్రామ సమీపంలో ఉన్న కుంటలో ఈతకు వెళ్లి మృతి చెందడం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం శ్రీకాంత్ ఉదయం ఇంటి నుండి స్కూల్ బ్యాగ్‌తో పాఠశాలకు వచ్చి పాఠశాల ప్రారంభానికి ముందే కొందరు స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలో విద్యార్థి కనిపించకపోవడంతో బ్యాగు మాత్రమే ఉండడంతో సందేహం వచ్చిన ప్రధానోపాధ్యాయుడు కొందరు విద్యార్థులను శ్రీకాంత్ ఇంటికి పంపి ఎంక్వయిరీ చేయించారు. అయిన ఫలితం లేకపోయింది. మరి కొంతసేపటికి శ్రీకాంత్ మృతి వార్త పాఠశాలకు అందినట్లు తెలుపుతున్నారు. తోటి స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన శ్రీకాంత్ అనుకోకుండా లోతైన ప్రదేశానికి వెళ్లడంతో అక్కడే శ్వాస ఆడక నీటిలో మునిగి మృతిచెందాడు. పక్కనే ఉన్న అతని స్నేహితులు అరుపులు కేకలు వేస్తూ ఇంటికి చేరుకుని సమీపంలో వారికి తెలిపి, వారు అక్కడికి చేరుకుని శ్రీకాంత్‌ను వెతికి బయటకు తీసేటప్పుడు మృతి చెందినట్లు తెలుపుతున్నారు. శ్రీకాంత్ తల్లిదండ్రులు స్వామిస్వాతిలు శ్రీకాంత్ మృతదేహాన్ని పాఠశాలకు తీసుకువచ్చి తమ కొడుకు మృతికి ఉపాధ్యాయులే కారణమని ఉపాధ్యాయులపై చర్యలు



చేపట్టాలంటూ పాఠశాల ముందు బాలుని మృతదేహాన్ని ఉంచి కొంతసేపు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి కుటుంబంలో ఇతని పెద్ద కుమారుడు ఇదే పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుండగా శ్రీకాంత్ రెండవ తరగతి చదువుతున్నాడు. ఇలాంటి పరిస్థితి మరి ఎవరికి ముందు జాగ్రత్త ఉంటే ఇలా జరిగేది కాదని ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు మునుముందు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రతినిధులు కోరుతున్నారు.



గత సంవత్సరం ఈ సమయానికి పోలీసులు, పంచాయతీ అధికారులు కుంటల వద్ద చెరువుల వద్ద కాలువల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తూ చర్యలు చేపట్టేవరని ఈసారి అలాంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమనీ అంటున్నారు. ఇప్పటికైనా కాలువలు, చెరువుల, కుంటల వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేసి, చర్యలను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి, మార్చి 4, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా ఎం.లోకేశ్వరి, డీఈవోగా ఏ.కావ్యలు వ్యవహరించగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా విద్యార్థిని విద్యార్థులు వ్యవహరించారు. ఉపాధ్యాయుల వేశాదారణలో పలువురిని ఆకట్టుకునే విధంగా తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని అబ్బూరపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు



**నెక్కొండ, మార్చి 4, ప్రభాతవార్త**

పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ గడ్డం సారంగపాణి నిన్న రాత్రి మృతిచెందగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల ప్రధాన కార్యదర్శి దూదిమెట్ల మల్లిక్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి, కృష్ణ, కొల్లి సుబ్బారెడ్డి కుసుమ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నాగులమ్మ జాతరకు జాతీయ కార్యవర్గ సభ్యునికి ఆహ్వానం

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

ములుగు జిల్లా కేంద్రంలో శనివారం బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావుని శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ మర్యాద పూర్వకంగా కలసి శ్రీ నాగులమ్మ జాతరకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ, బిజెపి రాష్ట్ర రిసెర్చ్ పాలసి రాష్ట్ర కన్వీనర్ భూక్య రాజు నాయక్, ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, జానపట్ల



జయరాజు, గట్టుపల్లి అర్జున్, కొమరం నితిన్, చౌలం సాయిబాబు, కనుకుంట్ల నాగరాజు, బోద ప్రవీణ్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే పరామర్శ



**చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్‌ను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. శ్రీనివాస్‌తండ్రి తూటి సమ్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే గ్రామానికి చెరుకొని ఆయన తండ్రి మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో రైతుబందు రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

## వైభవంగా కళ్యాణ మహోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త**

మండలంలోని కోనాపురం గ్రామంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ నెల 7న హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని గుట్లపై ఉన్న ఆలయం వద్ద జాతర జరుగనుంది. ఇందులో భాగంగానే నర్సింహస్వామి కళ్యాణ మహోత్సవ, బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు కషివోజుల శివకృష్ణచార్యులు, రణదీర్‌శర్మ, సాయిశర్మ, కౌషిక్‌శర్మల ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ వెల్దె సుజాత సారంగం ఉపసర్పంచ్ మండల నర్సింహరాములు, ఎంపిటిసి గుండాల మహేందర్ దంపతులు స్వామివారికి పట్టవస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 కళాశాలను వరుసగా పేర్చి పూజారులు ఉత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు



**ఏటూర్‌నాగారం, మార్చి 04,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు తహసీల్దార్ కార్యాలయం సమీపంలో కారును ఆర్టీసీ ఢీ కొట్టిన సంఘటన శనివారం జరిగింది. ఏటూర్ నాగారం నుంచి తుపాకులగూడెం వెళ్లే ఆర్టీసీ బస్సు తహసీల్దార్ కార్యాలయం ముందు ఆగి వున్న కారును ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం దెబ్బతింది. కారులో వున్న వ్యక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా సురక్షితంగా బయటపడ్డారు. కారు యజమాని బిఆర్ఎస్ నాయకులు హబిబ్‌ఖాన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.




## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**-సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్**

కాటారం, మార్చి 4, ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో రాణించి మహిళా శక్తిని చాటాలని శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని శంకరాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..చదువుతోనే మహిళలకు గుర్తింపు ఉంటుందని, ప్రతి మహిళ అక్షరాస్యతను సాధించాలని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు 33వాతం రిజర్వేషన్లను కల్పించిందని గుర్తు చేశారు. అనంతరం కిశోర బాలికలకు బాలామృతం, గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సువర్ణ, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో రిమాండ్‌కు తరలింపు

మహాముత్తారం, మార్చి 4, ప్రభాతవార్త



మండలంలోని స్థంభంపల్లికి చెందిన చంద్రగిరి బొందయ్య అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. ఈమేరకు ఎస్ఐ సుధాకర్ అరెస్ట్ చూపి పూర్తి వివరాలను వెల్లడించారు. తన భార్య అయిన శంకరమ్మ అక్రమ సంబంధం పెట్టుకుందనే అనుమానంతో బొందయ్య గత నెల 22న కత్తితో చంపడానికి ప్రయత్నించి విఫలమై పారిపోయినట్లు తెలిపారు. వారి కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు తెలిపారు. కాగా శనివారం నిందితుడు చంద్రగిరి బొందయ్యను పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మైనర్ బాలికను అపహరించిన కేసులో వ్యక్తి అరెస్ట్

మహావత్తారం, మార్చి 4, ప్రభాతవార్త

మండలంలోని సింగారం గ్రామానికి చెందిన తిర్రి సంతోష్‌ను శనివారం మహాముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గత నెల ఫిబ్రవరి మొదటి వారంలో మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి అపహరించిన విషయంలో సంతోష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.




# విద్యార్థులకు అండగా పుట్ట లింగమ్మ ట్రస్ట్

**-అర్థాకలితో ఉండొద్దని కడుపునిండా భోజనం**

**-ట్రస్ట్ సేవల పట్ల కొనియాడుతున్న బిఆర్ఎస్ నాయకులు**

కాటారం, మార్చి 4, ప్రభాతవార్త



విద్యార్థులు అర్థాకలితో అలమటించవద్దనే సదుద్దేశ్యంతో పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాల, ప్రభుత్వ ఐటిఐ విద్యార్థులకు గత కొద్ది రోజులుగా నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, కాటారం ఎంపిటీసీ-2 తోట జనార్ధన్, కాటారం ఉపసర్పంచ్, బిఆర్ఎస్ కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అన్నారు. శనివారం వారు మధ్యాహ్న భోజనాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు విద్యార్థులకు అందుతున్న భోజనం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నేరుగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి వారు సంతృప్తి చెందారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్ట మధూకర్ ఎంతో సాహసం చేసి కళశాల విద్యార్థులకు భోజనం పెట్టడం పట్ల బిఆర్ఎస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ డైరి ఆవిష్కరణ



పర్వతగిరి, మార్చి 4, ప్రభాతవార్త

పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో కేవీపీఎస్ శనివారం కేవీపీఎస్ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి దయాకర్ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ మనోజ్‌గౌడ్ అన్నారు. గ్రామ సర్పంచ్ యశోద బాబు, ప్రముఖుల చేతుల మీదుగా డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరీలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావుపూలే సావిత్రిబాయిపూలే. బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహనీయులు జీవిత ముఖ్యమైన విషేశాలు. ఎస్సీ, ఎస్టీల హక్కులు. సమాచార హక్కు చట్టం ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర జాతీయ కమీషన్ పూర్తి వివరాలు. రాష్ట్రం దేశం యొక్క సమాచారం ఎస్సీ ఎస్టీల కేసుల వివరాలు చట్టాలు ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించి హక్కులు వీటన్నింటిని క్రోడీకరించి, వారి యొక్క హక్కుల్ని తెలియజేసే విధంగా ఈ డైరీని ముద్రించడం కేవీపీఎస్ యొక్క సామాజిక దృక్పథానికి నిదర్శనమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ డైరీ ద్వారా చట్టాల గురించి అవగాహన కలిగి కేవిపిఎస్ చేసే పోరాటాల్లో భాగస్వాములై కుల, మత అంతరాలు లేని సమసమాజ స్థాపనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్, మండల నాయకులు ఆబర్ల రాముకుమార్, జడల కృష్ణ, ఎస్కే మైబెల్లి, బాషామియా, గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు పాఠశాలలో టిఎల్ఎం మేళ

రాయపర్తి, మార్చి 4, ప్రభాతవార్త



మండలంలోని కొత్తూరు కాంప్లెక్స్ పరిధిలో గల పిఎస్ కొత్తూరు పాఠశాల యందు టిఎల్ఎం మేళ నిర్వహించారు. అదేవిధంగా కొత్తూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాశాఖాధిఆకరి కొత్తూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నోముల రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అకాడమిక్ మానిటైరింగ్ అధికారి మాలోతు సారయ్య డిసిఈబీ సెక్రటరి గారే కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ ఆనందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

రాయపర్తి, మార్చి 4, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని కొండూరు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, ఏకే తండ, బాలాజీ తండ, గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరి అయిన 100116 ఒక లక్ష నూట పదహారు రూపాయలు గల చెకుక్కలను లబ్ధిదారులకు ఎంపిపి జినిగు అనిమిరెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, రాయపర్తి, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు భూక్య భద్రునాయక్, చెడుపాక కుమార్, నాయకులు హనుమానాయక్, మాంజ్యానాయక్, నాగపూరి సోమయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులను పోరాడి సాధించుకోవాలి

**ఎస్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
అంతర్జీతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐడబ్ల్యూ జనగామ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ రోజు సీపీఐ కార్యాలయంలో మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పాతూరు సుగుణమ్మ సమాఖ్య సీనియర్ నాయకురాలు పాతూరు సుగుణమ్మ జెండా ఆవిష్కరణ నిర్వహించిన అనంతరం అరుణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి చెందుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకవర్గాలు బ్రహ్మణీయ, హిందుత్వ మనస్మృతి వ్యవస్థలను బలోపేతం చేస్తూ మహిళల హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. శ్రామిక మహిళల పోరాట స్ఫూర్తిని చాటి చెప్పే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పాలకవర్గాలు తప్పుదోవ పట్టిస్తూ ముగ్గుల పోటీలు అందాల పోటీలు నిర్వహిస్తూ స్త్రీని బానిసగా మార్చేసి సిద్దాంతాలను మహిళలపై రద్దుతున్నారని ఆరోపించారు. స్త్రీ పురుష సమానత్వానికి నూతన విద్య విదానంలో పాఠ్యాంశాలను ప్రవేశపెట్టాలని బాలికలకు కరాటే లాంటి ఆత్మ రక్షణ పద్దతులను నేర్పించాలని డిమాండ్ చేశారు. ఇంట్లో నుండే పిల్లలకు కుటుంబ విలువలు క్రమశిక్షణ నేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పాతూరు సుగుణమ్మ, దేవిక, జిల్లా కార్యవర్గ సభ్యులు సోమన్న, పండుగ నిర్మల, గుగులోతు సఖి, నీలా, పద్మా, సువర్ణ, జమీల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
రాభోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవమారాల ఇంచార్జి మాణిక్‌రావు థాకరే సమావేశం నిర్వహించారు. రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలను ప్రజాక్షేత్రంలో ఎలా స్పందించాలో మండల/ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిశా నిర్దేం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల/ బ్లాక్ కాంగ్రెస్ అధ్యఓఉలు ప్రతి బూత్‌లో ప్రతి ఇంటింటికి హాత్ సే హాత్ జోడో యాత్ర చేస్తు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంభించిన ప్రజా వ్యతిరేక



విధానాలపై చార్జిషీట్ చేసి కరపత్రాలను రూపొందించి ప్రతి గడప గడపకు చేరవేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏం అభివృద్ధి చేసామో ఇప్పుడు బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏం అభివృద్ధి చేసారో ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ చేస్తున్న దాడులకు భయపడవద్దని, ధైర్యంగా ఎదుర్కోవాలని రాభోయేది మన ప్రభుత్వమేనని అన్నారు. ఈ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శులు రోహిత్‌చౌదరి, నవీద్, జావిద్, మాజీ మంత్రి ఆర్. దామోధర్‌రెడ్డి, విహెచ్ హనుమంగ రావు, పోరిక బలరాం, నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నియోజకవర్గ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినికి నాల్గోర్యాంక్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త
కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఐటీ విద్యార్థిని సాత్వికసాయి కి టీసీ ఎస్ బెస్ట్ ఎథికల్ హాకర్ జాతీయస్థాయి అవార్డు టీసీఎస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన టీసీఎస్ హాక్ సీజన్-7 రెండురౌండ్ల వర్చువల్ పోటీలలో వివిధ రాష్ట్రాల నుంచి ఎతికల్ హ్యాకింగ్ ప్రతిభావంతులు 58వేల మంది పాల్గొన్నారు. ఈ పోటీలలో కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం నుంచి నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎం.సాత్విక సాయి, వారు నిర్వహించిన రెండురౌండ్ల వర్చువల్ ఎథికల్ హ్యాకింగ్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మహిళా విభాగంలో



జాతీయస్థాయిలో నాల్గవ ర్యాంకు సాధించి అవార్డు, పదివేల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ నేపథ్యంలో జాతీయస్థాయిలో తమ ప్రతిభను, అత్యుత్తమంగా ప్రదర్శించి అవార్డులు గెలుపొందినందుకు కాకతీయ యూనివర్శిటీ ఉపకులపతి ప్రొ.తాటికొండ రమేష్, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.యం.సదానందం, అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది అభినందించారు.

# పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్దతపై సందర్శన



పర్వతగిరి, మార్చి 4, ప్రభాతవార్త
మండలంలోని స్థానిక ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల కొంకపాకలను జిల్లా పరిశీలకులు సెక్టోరియల్ కోఆర్డినేటర్ సుబాష్, కొమురయ్య, ఆనంద్‌మోహన్, బీ.కుమారస్వామి, పి.ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాభోయే పరీక్షలకు సన్నద్దులను చేయడానికి నిర్వహించే ప్రత్యేక తరగతులు, వారంతపు పరీక్షలు, ప్రీఫైనల్ పరీక్షలు, వెనకబడి పిల్లలకు ప్రత్యేక తరగతులు, తలిదండ్రుల సమావేశ నిర్వాహణ, విద్యార్థినీ, విద్యార్థులకు అందించే స్నాక్స్ మొదలగు అంశాలు, వివిధ రికార్డులను, ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల నిర్వాహణలో భాగంగా టీఎల్ఎం తయారీ, పాఠ్య పథకాలకు అనుగుణంగా పాఠ్యాంశాల బోధన, విద్యార్థులకు పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ప్రజా సంక్షేమం ద్యేయమన్నారు. కార్యదర్శి రఘు, లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రీతి మరణానికి కారణమైన సైఫ్‌పై హత్య కేసు నమోదు చేయాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ప్రీతి మరణానికి కారణమైన సైఫ్‌పై హత్య కేసు నమోదు చేయాలని ప్రీతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు కోట్ల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణగౌడ్ అన్నారు. శనివారం జనగాం జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలో ప్రీతి కుటుంబ సభ్యులను బీసీ సంక్షేమ సంఘం సభ్యులు కలిసి వారిని పరామర్శించి ప్రీతీ చిత్రపటానికి నివాల్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మృతికి కారణమైన సైఫ్‌పై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతి మరణానికి కారకులైన కాకతీయ మెడికల్ కాలేజ్ హెచ్‌వోడీ, ప్రిన్సిపాల్ ఎంజిఎం సూపరిండెంట్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. ప్రీతి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఐదు కోట్ల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్యయాదవ్, బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి ఆరేగంటి నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ పెద్దమల్ల శ్రీనివాసరావుకు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :



కేయూ ప్రభుత్వ పాలనాశాస్త్రం, ఎం.హెచ్.ఆర్.ఎం విభాగంలో డాక్టర్ పెద్దమల్ల శ్రీనివాసరావు ప్రొఫెసర్‌గా పధోన్నతి వచ్చిన సందర్భంగా డాక్టర్ నారగోని శ్రీనివాస్, డాక్టర్ మామిడిశెట్టి నాగరాజు పటేల్, దేవయ్య ఆధ్వర్యంలో వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, డాక్టర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ మల్లేశం, నరేష్, నాగరాజు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డిని కలిసిన కేయూ ఉద్యమకారుడు రంజిత్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 4 ప్రభాతవార్త :



హుస్నాబాద్ నియోజకవర్గంలో సాగుతున్న టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్ర సందర్భంగా మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కాకతీయ యూనివర్శిటి ఉద్యమకారుడు వీరమల్ల రంజిత్‌రెడ్డి కలిసినట్లు తెలిపారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలి

నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త

పెంచిన గ్యాస్ సిలెండర్ ధరలను వెంటనే తగ్గించాలని ఎన్నికలు అయినపోగానే గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుమాలిన చర్య అని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా నర్సంపేట డివిజన్ నాయకులు అద్దూరి రాజు డిమాండ్ చేశారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు అయిపోగానే దేశంలోని సామాన్య ప్రజలపై అదనపు భారం మోపుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం సిగ్గుమాలిన చర్య అని వెంటనే పెంచిన గ్యాస్ సిలెండర్ ధరలను తగ్గించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నర్సంపేట డివిజన్ నాయకులు అద్దూరి రాజు, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే



ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వంట గ్యాస్ బండాను రోడ్డుపై పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడెం సారంగం, ఐఎఫ్టియు డివిజన్ నాయకులు గొట్టి కుప్పల రవి, బిగిని రవి, దారావత్ ఈర్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

మండల కేంద్రంలో బస్టాండ్‌లో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి పెరిగిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దామ సాంబయ్య మాట్లాడుతూ ఎనిమిదేళ్ల క్రితం రూ.400 రూపాయలు ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధరను రోజు రోజుకు పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వంట గ్యాస్ ధర రూ.1176లకు పెరిగి ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, సభ్యులు జయలక్ష్మి, లక్ష్మి, లలిత, శివాని, రాణి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబ స్థావరాలపై పోలీసు, ఎక్సైజ్‌శాఖ దాడులు

**పలువురిపై కేసు నమోదు... రెండులక్షల రూపాయల జరిమాన విధింపు**

నల్లబెల్లి, మార్చి 4, ప్రభాతవార్త

గుడుంబా స్థావరాలపై పోలీసు, ఎక్సైజ్‌శాఖ దాడులు చేసి పలువురిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని నందిగామ రేలకుంట జంట గ్రామాలలో శనివారం చోటుచేసుకుంది. నర్సంపేట గ్రామీణ సిఐ సూర్యప్రకాష్, ఎక్సైజ్ సిఐ ఎస్.రాజనమ్మయ్య కథనం ప్రకారం రేలకుంట నందిగామ జంట గ్రామాలలో గత కొంత కాలంగా అక్రమంగా గుడుంబా తయారు చేయడంతో పాటు విక్రయించడం, ఇతర ప్రాంతాలకు రవాణా చేయడం లాంటి సంఘటనలు చోటుచేసుకుంటుండటంతో విశ్వసన నీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించామని ఈ దాడులలో 30 లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకోవడంతో పాటు 500ల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు వారు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన దివ్య, మధూక్, బాలు అను వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నందిగామ గ్రామానికి చెందిన భూక్య నరేష్, పోరిక రాంబాబు అను ఇద్దరు వ్యక్తులను గతంలో గుడుంబా తయారి, విక్రయిస్తున్న క్రమంలో ఈ ఇద్దరిని గతంలో స్థానిక తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా ఆయన వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో మళ్లీ గుడుంబా, గుడుంబ తయారీ విక్రయాల లాంటి కార్యక్రమాలు చేపట్టడంతో ఈ ఇద్దరిపై నల్లబెల్లి తహసీల్దార్ దూలం మంజుల వీరి ఇరువురికి చెరి ఒక లక్ష రూపాయల చొప్పున జరిమాన విధించి



ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందన్నారు. ఇకపై గుడుంబా తయారి, విక్రయించిన వ్యక్తులపై కఠిన చర్యలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ దాడులలో స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్, ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరి, హెడ్‌కానిస్టేబుల్ సదానందం, స్థానిక పోలీస్ సిబ్బంది, డీటీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులు వేగవంతం చేయాలి



దుగ్గొండి, మార్చి 4, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులు వేగవంతం చేయాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు ఉపాధిహామి పథకం సిబ్బందికి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధిహామి పథకం రోజుకు వంద మంది కూలీలతో పనులు చేయాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీ ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. వలసలు నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. పనులను ఎంపిక చేసుకోవాలన్నారు. కూలీల సంఖ్యను పెంచే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపీవో శ్రీనివాస్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, సైనాల రాజు, రాజేంద్రప్రసాద్, సంతోష్, దిలీప్‌కుమార్, రమేష్, సతీష్, కొండాయిల్‌రెడ్డి, యాస్మిన్, కవిత, నరేష్, శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్లు బాలునాయక్, జయ, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో సైన్స్‌ఫేర్ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 4, ప్రభాతవార్త



స్థానిక సిద్ధార్థ గురుకుల హైస్కూల్‌లో శనివారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల స్థాయి సైన్స్ ఫేర్ వేడుకల సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్‌లను ప్రదర్శించారు. అనంతరం తరగతుల వారిగా విద్యార్థులు వాటిని ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ కందిగొపాల్‌రెడ్డి వాటన్నింటిని వీక్షించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు సృజనాత్మక శక్తిని పెంచుకోవాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రతిభను చాటుకోవాలన్నారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అందెం కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగదీశ్వర్, రమేష్‌గౌడ్, బొజ్జ విజయ్, ప్రదీప్, వల్ల వేణు, గణేష్, విష్ణు, సృజన పద్మ, స్వప్న,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గందం నరేందర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త

మున్సిపాలిటి ద్వారకపేట గ్రామంలో వేణుగోపాల వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన గంధం నరేందర్‌ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చంద్రమౌళిలు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.




## రెండవ మహిళా క్రీడోత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త

రెండవ మహిళా డివిజన్ స్థాయి క్రీడోత్సవాలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మార్చి 8 అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కేంద్రాలలో మండల స్థాయి 2వ మహిళా క్రీడోత్సవాలను ఇటీవల ప్రారంభించారు. అందులో విజేతలుగా నిలిచిన జట్లకు నర్సంపేట పట్టణంలో నిర్వహించిన డివిజన్ స్థాయి క్రీడలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. అందులో భాగంగా కబడ్డీ ఖోఖో తాడు లాగుట, ర్సింగ్, అండ్ రంగోలి క్రీడల్లో గెలుపొందిన విన్నర్స్ అండ్ రన్నర్స్ జట్లకు ప్రథమ ద్వితీయ బహుమతులను డివిజనల్ లెవల్ క్రీడల అనంతరం క్యాంపు కార్యాలయం వేదికగా నేడు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్, జడ్పిఫ్లోర్‌లీడర్, మున్సిపల్ చైర్‌పర్సన్, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలి : జడ్పిఫ్లోర్‌లీడర్

నర్సంపేట, మార్చి 4, ప్రభాతవార్త



మహిళలు క్యాన్సర్‌పై అత్యంత అప్రమత్తంగా ఉండాలని జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో ఐఎంఏ వేదిక ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక సందర్భంగా స్వర్గీయులు డాక్టర్ చామర్తి ఉషారాణి సంస్మరణార్థం కస్తూరాబాయి మహిళా మండలి, ఐఎంఏ ఉమెన్స్ డాక్టర్స్ అసోసియేషన్స్ నర్సంపేట అధ్యక్షులు డాక్టర్ పొనుగోటి భారతి ఆధ్వర్యంలో ఉచిత స్క్రీనింగ్ క్యాంపు మందులు పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడారు. క్యాన్సర్ క్యాంపులో వంద మంది మహిళలు పాల్గొనగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయగా క్యాన్సర్ రాకుండా జాగ్రత్తలు వస్తే తగు సూచనలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డా.నందకిషోర్, ఎంపిపి మోతె కళావతి, స్థానిక కౌన్సిలర్స్ దార్ల రమాదేవి, వేల్పుగొండ పద్మ, రామసహాయం శ్రీదేవి, ములుకల ఇందిరా, గందె రజిత, బానాల ఇందిరా, కోఆప్షన్ సభ్యులు నాయిని సునీత, పరికి జ్యోతి, కస్తూరిబాయి, మహిళా సంఘం నుండి గుర్రపు అరుణ, పెండెం రాజేశ్వరి, నల్ల భారతి, వాసం కరుణ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని

**పీఆర్ ఈఈ వెంకటేశంను కలిసిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటి, ఎమ్మార్పీఎస్ నాయకులు**



ములుగు, మార్చి 4, ప్రభాతవార్త : ములుగు జిల్లాలోని అంబేద్కర్ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని కోరుతూ పీఆర్ ఈఈ వెంకటేశంను ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కమిటీ, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు శనివారం కలిశారు. జిల్లాలో అంబేద్కర్ భవన్ నిర్మాణ స్థలములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకునే భాగంలో వెంటనే ప్రహారీ గోడలు నిర్మించడానికి ఎస్టిమేషన్ తయారు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గోవిందరావుపేట మండల కేంద్ర అంబేద్కర్ భవన విగ్రహ నిర్మాణ సమితి చైర్మన్ నెమలి నర్సయ్య మాదిగ మాట్లాడుతూ జిల్లాలో అంబేద్కర్ భవన్ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేయాలని ప్రభుత్వం మంజూరు చేసి సంవత్సరాలు గడుస్తున్నా చేసిన భవనములకు పనుల బిల్లులు రాక, భవనముల పనులు ప్రారంభించక ప్రభుత్వ స్థలాలను అంబేద్కర్ భవనాలకు కేటాయించి స్థలాలు అంబేద్కర్ భవనములకు కేటాయించి స్థలాలు ఖాళీగా ఉండటం మూలంగా ఆ స్థలాలు విలువైనవి గా గుర్తించి ఆక్రమణదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాటిని ఆక్రమించి కబ్జా చేయడం కోసం ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం చేయాలని లేని పక్షంలో కలెక్టర్ క్యాంపస్ వేదికగా చేసుకొని ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి యాక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు మంచ రవి మాదిగ, మహజన సోషలిస్టు పార్టీ ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, ములుగు మండల నాయకులు పలువాల రాజ్ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి టిఎస్‌మిస్మా సన్మానం

**నజీరుద్దీన్ సేవలు మరువలేనివి**
**విద్యార్థుల అభ్యున్నతికి కృషి**
**టిఎస్‌మిస్మా రాష్ట్ర కార్యదర్శి ఎమ్డీ. సర్వర్ అహ్మద్**

ములుగు, మార్చి 4, ప్రభాతవార్త : టిఎస్‌మిస్మా సంఘం పటిష్టతతో పాటు విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడిన అంకిత భావం కలిగిన ఉపాధ్యాయుడు నజీరుద్దీన్ అని టిఎస్‌మిస్మా రాష్ట్ర కార్యదర్శి ఎమ్డీ. సర్వర్ అహ్మద్ అన్నారు. ములుగు బాలుర పాఠశాలలో పనిచేసి ఇటీవల వరంగల్ జిల్లాకు బదిలీపై వెళ్లిన నజీరుద్దీన్ ను టిఎస్‌మిస్మా ఆధ్వర్యంలో శనివారం శాలువాలు, పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏడాది పాటు హిందీ బోధన చేసి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తితో పాటు పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సేవలందించే నిబద్ధత కలిగిన వ్యక్తని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌మిస్మా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎండీ. నయీమొద్దీన్ నాయకులు కిర్మాణీ, అలీ, యాకుబ్ పాషా, సలీం, ఆబిద్ అలీ, సమద్, అసద్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణి

**హాజరైన ఎమ్మెల్యే సీతక్క, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్**




వెంకటాపూర్, మార్చి 4, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాలులో శనివారం 26 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు బిఆర్ఎస్ పరామర్శ

**బాధితులకు అండగా ఉంటాం**
**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్**



ములుగు, మార్చి 4, ప్రభాతవార్త : ములుగు మండలం మదనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు కుతుబ్బుద్దీన్ ఇల్లు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ములుగు తహసీల్దార్ సత్యనారాయణ స్వామితో ఫోన్‌లో ఆయన మాట్లాడి తక్షణ సహాయం అందించాలని తెలిపారు. ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు విజయ రాం నాయక్, సర్పంచ్ రామ్ కుమార్, ములుగు నియోజకవర్గ యువజన ఇంచార్జ్ కోగిల మహేష్, మండల యూత్ అధ్యక్షులు బైకాని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు



దుగ్గొండి, మార్చి 4, ప్రభాతవార్త : మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావి వరంగల్, నర్సంపేట ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి వాహనదారుడికి తప్పకుండా లైసెన్స్ ఆర్సీ పుస్తకం ఇన్సురెన్స్ తప్పకుండా ఉండాలన్నారు. వయసు నిండిన వారు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# మహిళలు స్వశక్తితో, ఆత్మగౌరవంతో బ్రతుకాలి

**ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క**



ములుగు, మార్చి 4, ప్రభాతవార్త : మహిళలు స్వశక్తితో, ఆత్మగౌరవంతో ఆర్థిక స్వావలంభన పొంది బ్రతుకాలని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో వరల్డ్ మహిళా సభ సానుభూతి కార్యక్రమం జరుగగా ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ స్త్రీలు స్వయం శక్తితో ఎదగాలని, స్త్రీ శక్తి అంటే ఏంటో ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. అనంతరం అనాథ పిల్లలకు బట్టలు అందజేయడంతో పాటు రూ. 5 వేలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టెవాడ తిరుపతి, యూత్ కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పఠనా సామార్థ్యం పెంపొందించాలి

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి. గోవింద్ నాయక్**



వెంకటాపూర్, మార్చి 4, ప్రభాతవార్త : విద్యార్థుల్లో పఠనా సామార్థ్యం పెంపొందించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఎంఐఎం పనులను పరిశీలించడంతో పాటు పాఠశాల గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేయాలని తెలిపారు. గ్రంథాలయానికి కావాల్సిన పుస్తకాలు తాను అందజేస్తానని, విద్యార్థులను రెగ్యులర్‌గా గ్రంథాలయానికి వచ్చేలా అలవాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, సర్పంచ్ మేడబోయిన అశోక్, ఎస్ఎంసీ చైర్మన్ వీకరి _ రమేష్, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సరేంద్రం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తొక్కుడు రిక్షా కాదు...మోటారు రిక్షా..!





## ఓ రిక్షా కార్మికుడి ప్రయోగం

**గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త**

మీరు చూస్తున్నది తొక్కుడు రిక్షా బండి అనుకుంటే తప్పులో కాలేసినట్టే...అది రయ్ మని వెళ్లే మోటారు రిక్షా..! నిత్యం రిక్షా తొక్కి తొక్కి మోకాళ్ల నొప్పులు తెచ్చుకున్న ఓ రిక్షా కార్మికుడు ఆ కష్టం లేకుండా చేసుకోవాలని ఓ ప్రయోగం చేసాడు. తన బంధువైన బైక్ మెకానిక్ సహకారంతో ఓ మోపెడ్ ఇంజన్‌ను దానికి బిగించి తొక్కుడు రిక్షాను కాస్తా మోటారు రిక్షాగా మార్చేసాడు. ప్రస్తుతం ఈ రిక్షా గూడూరు పట్టణంలో పలువురి ధృష్టిని ఆకర్షిస్తోంది. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన యాకుబ్ అనే రిక్షా కార్మికుడు గత కొన్ని సంవత్సరాలుగా రిక్షా నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. మనుషుల రవాణాకు కాకుండా వివిధ రకాల సామాగ్రిని చేరవేసేందుకు గూడ్స్ రిక్షాను నడుపుతునాన్నడు. వయసు మీద పడుతున్న క్రమంలో నిత్యం రిక్షా తొక్కడం ఇబ్బంది కరంగా మారింది. ఎక్కువ బరువు వేసుకొని రిక్షా లాగలేని స్థితికి చేరడంతో తన ఉపాధిని ఎలాగైనా కాపాడుకోవాలనుకున్న యాకుబ్ పట్టణ ప్రాంతంలో ద్విచక్రవాహన ఇంజన్‌తో నడుస్తున రిక్షాను చూసి అదేరకంగా తన రిక్షాను కూడా తయారు చేసుకోవాలని అనుకున్నాడు. ఇందుకు స్థానికంగా బైక్ మెకానిక్‌గా ఉన్న తన బంధువు హైమద్ సహకారం కోరాడు. కాగా హైమద్ తనకున్న ప్రతిభతో యాకుబ్ రిక్షాకు ఒక మోపెడ్ ఇంజన్‌ను అమర్చి దానిని మోటారు రిక్షాగా మార్చేసాడు. ఇంకేముంది...యాకుబ్ ఇప్పుడు రిక్షాను తొక్కే కష్టం లేకుండా ఇంజన్ స్టార్ట్ చేసుకొని రయ్‌మంటూ పట్టణ వీధుల్లో తిరుగుతున్నాడు. యదావిధిగా తన వ్యాపకాన్ని కొనసాగిస్తున్నాడు.

# గట్టు మల్లన్న హుండీ లెక్కింపు

**వేలేరు ప్రభాతవార్త మార్చి 04:**

ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటి హన్మకొండ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రం శ్రీ మల్లి ఖార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు శనివారం ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు జి.సంజీవ రెడ్డి, ఉత్సవ కమిటి చైర్మన్ పేరబోయిన రవి యాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ గత మూడు నెలలకు సంభందించిన 8 హుండీలను లెక్కించగా 2,23,986లు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సరేష్, డేరెక్టర్లు రవిందర్, చేరాలు, ఆలయ అర్చకులు వినయ్ శర్మ, హరీష్ శర్మ, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.



# "ప్లాస్టిక్"తో ప్రమాదం



**ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు**

**హోటల్స్‌లో పేపర్‌గ్లాసుల వాడకాన్ని నిషేందించాలి**

**పల్లెలు,పట్టణాలతో పెరుగుతున్న ప్లాస్టిక్ వాడకం**

**ప్లాస్టిక్ రహిత సమాజంకోసం ప్రభుత్వ చర్యలేవి**

**ప్లాస్టిక్ రహిత సమాజంకోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి**

**ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిద్దాం...!**

**నెల్లికుదురు, మార్చి 3, ప్రభాతవార్త**

ప్రకృతిలో సమాజ సిద్దంగా లబించే పదార్థాలు కాకుండా కృత్రిమంగా తయారుచేసే అణుపుంజాలతో తయారయ్యేవాటినే పాలిమర్స్ అ ంటారు. ప్లాస్టిక్ తయారిలో మాములుగా వాడే మూలపదార్థం ముడి చమురు(క్రుడ్ ఆయిల్). ప్లాస్టిక్ తయారికి కావల్సిన ముడిపదార్థాలు పొందటానికి ముడిచమురును సూమారు నాలుగు వందల డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద వేడి చేస్తారు. ఇందులో లబించే నాప్తా అనే పదార్థాన్ని తిరిగి 8వందల డిగ్రీల ఉష్ణోగ్రత వరకు వేడిచేసి, వెంటనే 2వందల డిగ్రీల ఉష్ణోగ్రత వరకు చల్లార్చుతారు. ఇలా చేసినప్పుడు వచ్చే మోనోమర్స్ అనే చిన్నచిన్న అణువులు ఒకదానితో ఒకటి కలిసి శక్తివంతమైన, పొడవైన పాలిమర్ అనే గొలుసులు ఏర్పాడతాయి. ఈ పాలిమర్లకు వివిద రసాయనాలు కలుపడం వలన వేర్వేరు ధర్మాలు కలిగిన కృతిమ పదార్థం అంటే "ప్లాస్టిక్ పదార్థాలు" తయారౌతాయి. ఇలా ప్లాస్టిక్‌తో తయారుచేసిన క్యారీ బ్యాగులతో సహా, నిత్యం గృహ అవసరాల కోసం వినియోగిస్తున్న సంచులన్నీ భూమిలో కరిగిపొవడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుంది. ప్లాస్టిక్ స్వతహాగా విషపూరితం కాదు, కానీ ప్లాస్టిక్‌ను ఉపయోగించి తయారు చేసే వివిద రంగులతో ఆకర్షనీయంగా తళతళలాడే వివిద రకాల ప్లాస్టిక్ సంచులను (కాడ్మియం, సీసం) వంటి విషపూరిత దాతువులతో తయారు చేయడంతో ఇవి హనికరంగా మారుతున్నాయి. ఇవన్నీ కూడ ఆయా సంచులలో సమ్మెళమైన ధాతువులు వాటిల్లో మనం వివిద రకాల ఆహర పదార్థాలతోపాటు పలువాటిల్లో ఉపయోగిస్తుండటంతో ధాతువులన్నీ శరీరంలోకి చేరి అనేక ఆరోగ్య సమస్యలను తెచ్చిపెట్టె ప్రమాధం ఉందని శాస్త్రవేత్తలు చేప్తున్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ పర్యావరణానికి పెద్ద సమస్యగా మారింది. ప్లాస్టిక్ వాడకం లేని పర్యవరణాన్ని ప్రపంచం కోరుకుంటు ంది. ప్రతి రోజు ప్రతి చిన్న వస్తువును కొనుగోలు చేసినా, క్యారి బ్యాగ్ రూపంలో వాడకం పెరిగిపొతుండటంతో, తెలియకుండానే ప్రమాధాన్ని మనకుమనమే వెంటతెచ్చుకుంటున్నాం. ప్లాస్టిక్ సంచులను సరిగ్గా పారవేయకపోతే ఇవన్నీ పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా డ్రైనేజీ వ్యవస్థలోకి చేరి నీటికి అడ్డుపడటంతో అపరిశుభ్రమైన వాతావరణాన్ని కలుగచేస్తు నీటి ద్వార వచ్చే వ్యాదులకు నాందిపలుకుతున్నాయి.ఇదే విదంగా ప్లాస్టిక్ డ్రైనేజీలోనే కాకుండా భూమిలో చేరి ఇంకిపోకపోవడంతో విషదాతువులన్నీ అయా ప్రదేశాలో ్లని భూమితోపాటు నీటిలో చేరి విషతుల్యం చేస్తు సకల జీవుల ఆరోగ్యాల మీద ప్రభావం చూపుతున్నాయి.

### ప్రపంచ పర్యవరణ ధినోత్సనం :

ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచంలోని ప్రజలు పర్యరవణంపై దృష్టిమల్లించి. పర్యావరణం దెబ్బతింటే వచ్చే అనర్థాలను ప్రజలకు తెలియచేస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జరుపుకునే ధినోత్సవమే పర్యవరణ ధినోత్సవం.

### ప్లాస్టిక్ రహిత సమాజంకోసం ప్రభుత్వ చర్యలేవి...?

ప్లాస్టిక్‌పై ప్రభుత్వం ప్రజలను చైతన్య వంతం చేయాలి. నేటి సమాజంలో ప్లాసిక్‌పై అవగాహాణ లేకుండా అనేకమంది ప్రజలు ఉన్నారు.వీరందరికి ప్లాపిక్ వాడితే నష్టాలు ఉన్నాయని తెలియదు.అలాంటప్పుడు ప్రభుత్వం ప్రత్యేకంగా కళాజాత బృందాలతో ప్లాసిక్‌వాడకం వలన వచ్చే నష్టాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో చైతన్య వంతులను చేయాలి.అదే విదంగా ప్లాస్టిక్ సంచులకు బదులుగా జనపనార లేదా క్లాత్‌తో తయారు చేయించిన సంచులనే వినియోగించాలనే ఆజ్ఞను జారీ చేయాలి.వాతరవణ సమతుల్యత కోసం ఆడవులను పెంచెందుకుగాను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి ముందుచూపుతో చేపట్టిన హరితహార కార్యక్రమంలో ప్రతిఒక్కరు మొక్కలను నాటుదాం. హరితహారంలో పాలుపంచుకుంద్దాం,ప్లాస్టిక్ తరిమేద్దాం,పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రజలను ప్రభుత్వమే కాకుండా ప్రతి ఒక్కరు మందుకురావాలి,ఊరువాడల హరితహారంతో ఆకుపచ్చని,స్వచ్ఛభారత్‌కై స్వచ ్ఛంధంగా ఉద్యమించాలి.

### హోటల్స్‌లో పేపర్‌గ్లాసుల వాడకాన్ని నిషేందించాలి : సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్

వేడి టీ,కాఫిలాంటి పానియాలను పేపర్‌తో తయారు చేసిన గ్లాసుల్లో వేడి టీ,కాఫీలను సేవించడం వలన,ఈ పేపర్ గ్లాస్‌లో ఈ వేడి తగలడం వలన పేపర్‌గ్లాస్ తయారు చేయడానికి ఉపయోగించే వాటర్ ప్రూఫ్ లైనింగ్ కరిగి శరీరంలోకి పోవడంతో క్యాన్సర్ కారకంగా మారే ప్రమాధం ఉందని పలువురు నిపుణులు చేప్తున్న నేపద్యంలో హోటల్స్‌లో తక్షణమే పేపర్‌గ్లాస్‌ల వాడకాన్ని నిషేదించి, పాత పద్దతిలో గాజుగ్లాసులు, లేదా ప్రత్యేకంగా తయారుచేసి మార్కెట్లో లభిస్తున్న మట్టిగ్లాసులను ఉపయోగించుడం మంది విధానం. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి అధికారులు కంకణబద్దులు కావాలి.

# మానుకోట అభివృద్ధిలో మీ సహకారం ఉండాలి

## మంత్రి హరీష్‌రావును కోరిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్



**మహబూబాబాద్,మార్చి04,ప్రభాతవార్త:**

నూతనంగా ఏర్పడిన మెడికల్ కళాశాల అభివృద్ధి పనులపై,వసతులు,వనరుల కల్పనపై మీవంతు సహకారం ఉండాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావును మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బీఆర్ఎస్ నాయకులతో కలసి కోరారు. శనివారం మంత్రి హరీష్‌రావును కలసి మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్‌ను అభివృద్ధి చేయాలని, మానుకోట జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, పక్కా గృహాల మంజూరు అంశంలో సహకారం కావాలని అన్నారు. జిల్లా అభివృద్ధికి నిదులు కేటాయించాలని, సంబందిత బిల్లులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. దీనికి మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు మార్నేని వెంకన్న, ఎండి ఖాసీం, లక్ష్మణ్‌రావు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ప్రచార కమిటీ అధ్యక్షులు

## తాళ్లపల్లి ప్రకాష్‌గౌడ్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం బలపరిచిన కాసం ప్రభాకర్‌కు ఓటేయమని అభ్యర్థిస్తూ జిటిఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు లయన్ తాళ్లపెల్లి ప్రకాష్‌గౌడ్ ప్రచార నిర్వాహకులుగా రాష్ట్ర జిల్లాల బాధ్యులు హైదరాబాద్‌లోని వివిధ పాఠశాలలను సందర్శించి ప్రచారం నిర్వహించారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు రావాల్సినటువంటి ఎంఈవో, డైట్, డిప్యూటి ఈవో, డీఈవో, జేఎల్, ఎస్‌సిఆర్‌టి, ఎస్ఏపీ, ఆర్‌జేడీ తదితర ప్రమోషన్లు అడ్డుకుంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లేల చూస్తున్నారని తద్వారా విద్యావ్యవస్థ బ్రష్టు పట్టిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చట్ట సభలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నుండి ఓ ప్రతినిధి ఉంటే తప్ప మనకు రావాల్సిన ప్రమోషన్లను సాధించుకుంటామని తెలియపరుస్తూ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయులందరినీ చైతన్య పరుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రమేష్‌గౌడ్, కార్యదర్శి కృష్ణారావు, ఎమ్మెల్సీ ప్రచార కమిటీ అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్‌గౌడ్, టిజిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ దుర్గం రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ దశరత్, ప్రచార కమిటీ సభ్యులు గుజ్జ వెంకటేశం, మార్గం నవీన్, బిల్లా కోటేశ్వర్, రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు నరసింహ, యాదాద్రి, జిల్లా అధ్యక్షులు పాశం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 55వ డివిజన్‌లో పర్యటించిన మున్సిపల్ కమీషనర్

**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 04:**

మండల కేంద్రం 55వ డివిజన్‌లోని భీమారంలోని ఎస్‌సి కాలని, కోమటి పల్లి కాలనీల్లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ ప్రావీన్య శనివారం అభివృద్ధి పనులపై పర్యటించారు. ఈ సంధర్భంగా స్థానికి ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ గ్రాంట్ నిధుల నుండి ఒక కోటి అరవై నాలుగు లక్షల అభివృద్ధి పనులు డివిజన్ కర్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి సభ్యులు సంగాల విక్టరీబాబు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగాల ప్రేమ్, పంతులు బాబు, ఈఈ రాజయ్య, డిఈ రవికుమార్, ఏఈ హరి, వర్క్, ఇన్స్‌పెక్టర్ రాజు, సిఎంహెచ్‌వో రాజేశ్, శానిటరి ఇన్స్‌పెక్టర్, భాషా నాయక్, భీమయ్య, జవాన్లు సరేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం వస్తేనే సొంతింటి కల నెరవేరుతుంది

## డబుల్ బెడ్రూమ్స్ కెసిఆర్‌వల్ల అయ్యే ముచ్చట కాదు
## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసినట్లే
## వరంగల్ తూర్పులో అభివృద్ధి కాగితాలపైన రాతలే
## కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మరళీధర్ రావు

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 04:**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సొంతింటి కల నెరవేరాలంటే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే సాధ్యం అవుతుందని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరళీధర్ రావు అన్నారు. శనివారం వరంగల్ తూర్పులోని 39వ డివిజన్‌లో సిద్దం రాము, భైరిశెట్టి శ్రీలత, షేర్ల కిషోర్ ఆధ్వర్యంలో జన్మభూమి జంక్షన్, గుండు బావులు, బొమ్మల గుడి, ఏకశిల నగర్ నుంచి టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రారంభించిన హత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్తానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ వాసులు కొండా దంపతులకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో స్థానిక నాయకులతో కార్యకర్తలతో అభిమానులతో కలిసి పర్యటించి డివిన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించడానికే ధర్నాలు రాస్తరోఖోలు అధికార పార్టీ నాయకులు చేస్తున్నారని అన్నారు. ఫామ్ హౌజ్ నుండి స్క్రిప్ట్ వస్తేనే రాష్ట్రంలో ఎమ్మెల్యేలు మంత్రులు దాన్ని చదివి వారి ప్రతాపం చూపుతారని హెద్దేవ చేశారు. అసలు ధర్నాలు రాస్తారోకోలు ఎందకు చేస్తున్నారో ధూధూ బస్వన్నలా ఎవ్వరికీ తెలియదని అలాంటి సరిస్థితిలో రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతి నిధులు ఉన్నారని అన్నారు. వరంగల్ తూర్పులో ఎక్కడ చూసినా గుంతలమయం అయిన రోడ్లు, కబ్జాపాలైన నాలాలే కనిపిస్తున్నాయని ఇది తూర్పు ఎమ్మెల్యే ఘనకార్యం అని అన్నారు. డివిజన్‌లోని జన్మభూమి జంక్షన్ ఒకప్పుడు ఎంతో ప్రశాంతంగా ఉండేదని ప్రస్తుతం జల్సాలకు అడ్డాగా అధికార పార్టీ నాయకులు మార్చారని అన్నారు. కార్పోరేటర్లు భూకబ్జాలకు పాల్పడుతూ సెటిల్ మెంట్లు చేస్తూ డివిజన్‌లో కంటే పోలీస్ స్టేషన్‌లోనే ఎక్కువగా ఉంటున్నారని ప్రజల మంచి చెడు చూసేవారు లేరని అన్నారు. తూర్పు ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో ఫోటోలకు ఫోజులు ఇవ్వడంతోనే సరిపోతుందని అవినీతిపై ప్రశ్నించిన స్వపక్షం ప్రతిపక్షం తేడాలేకుండా అక్రమ కేసులు పెట్టించడంలోనే బిజీగా ఉన్నారని ప్రజల సమస్యలు ఎక్కడ పట్టించు కుంటారని ప్రశ్నించారు. సాకరాసికుంట కాలనీ వాసులకు డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లు ఇక కలగానే మిగిలి పోతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రతి పేధవాడికి పక్కా ఇల్లు సాధ్యం అవుతుందని హామీ ఇచ్చారు. ఎండాకాల ముంచుకు వస్తున్నా నగరంలోని మంచి నీటి సమస్యను పరిష్కరించే ప్రణాలికలు చేయక పోవడం ప్రజలపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని అన్నారు. ఆరు నెలలు ఓపిక పట్టి రానున్న ఎన్నికల్లో కొండా దంపతులను గెలిపిస్తే తూర్పుకు పూర్వ వైభవం తీసుకు వస్తామని కబ్జాలు లేని తూర్పులో సుపరి పాలన అందిస్తామని అన్నారు.








# పేదకుటుంబాలకు అండగా బొమ్మ శ్రీరాం చక్రవర్తి



**ఎల్కతుర్తి, ప్రభాతవార్త మార్చి 04:**
మండల కేద్రానికి చెందిన బోనగిరి కనకయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి రాష్ట్ర మాజీ హౌజ్ ఫెడరేషన్ చైర్మన్ హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి అండగా నిలిచారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బోనగిరి కనకయ్య కుటుంబాన్ని పరమార్శించి 50కిలోల బియ్యాన్ని బొమ్మ ఫౌండేషన్ అద్వర్యంలో అంద జేశానని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకు ఎంతో కొంత హార్దక సహాయంతో పాటు అన్ని రకాలుగా ఆదకునే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు ముస్క వెంకటేశ్, మండల ప్రధాన కార్యదర్శి అంచన గిరి వెంకట రమణ, సీనియర్ నాయకులు పెరుగు మధుసూధన్, కొమ్మిడి శ్రావణ్‌రెడ్డి, బోనగిరి నాగరాజు, కొత్తకొండ వంశీ, భువనగిరి వెంకటేశ్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రానికి
# చేరుకున్న మాదిగల పాదయాత్ర

**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 04:**
తెలంగాణ రాష్ట్ర రాజధానిలో ఈ నెల 15న జరుగు హైద్రాబాద్ దిగ్బందం విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్తాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జిల్లా స్థాయిలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. శనివారం హసన్‌పర్తి మండల కేంద్రానికి చేరుకున్న 10వ రోజు మాదిగల మహా సంగ్రామ పాదయాత్రకు మండల బిఆర్ఎస్ నాయకుల పావుశెట్టి శ్రీధర్, ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్ ఈసం సురేందర్ రెడ్డి, వల్లాల యాదగిరి, తాళ్ల సంపత్‌లు సంఘీభావం తెలిపారు. ఈ సంధర్బంగా పాధయాత్రలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను ధినేశ్ మండల కేంద్రంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ఎస్సీ వర్గీకరన చేస్తామని మాట ఇచ్చిన బిజెపి మాట తప్పిందని రెండు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మద్దతు పలికిన బిజెపి పార్టీ ఇప్పుడు కాలయాపన చేయడం సరైన పద్దతి కాదని అన్నారు. వెంటనే వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్లాలని చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. దీని వలన మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ వాటా దక్కుతుందని అన్నిరంగాల్లో మాదిగలు హక్కులను సాధించు కుంటారని లేకుంటే మాదిగలు అన్ని రంగాల్లో నష్ట పోయే ప్రమాదం ఉందని అన్నారు. మాదిగల రిజర్వేషన్ కోసం ఈ నెల 15న హైద్రాబాద్‌లో జరుగు హైద్రాబాద్ దిగ్బందం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు రాజారపు బిక్షపతి, మంద రాజు, గంగారపు శ్రీనివాస్, బొడ్డు శాంతి సాగర్, గోవింద్ రవికుమార్, కొట్టే కళ్యాణ్ మాదిగ, చిలుక రాజు తదితరులు పాల్టొన్నారు.



# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి
## కమ్యూనిస్టు ఆధ్వర్యంలో మహాధర్నా



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 04:**
కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని కమ్యూనిస్టు మండల పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో మహాధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అడ్డగోలుగా నిత్య అవసర ధరలతో పాటు గ్యాస్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచడం సామాన్య ప్రజల నడ్డి విరచడమేనని అన్నారు. మోడీ పాలనలో సామాన్య వంట గదుల్లో మంటలు రేగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రజలపై దొంగ తనంగా దాడి చేస్తుందని అన్నారు. ద్రవ్యోల్బనంను కట్టడి చేయలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని కేంద్ర ప్రభుత్వం అసమర్ధ పాలనపై కమ్యూనిస్టు ఎప్పుడూ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఎవైఎఫ్ నాయకులు మారుపాక అనిల్ కుమార్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, నిమ్మల మనోహర్, మర్రిపల్లి తిరుమల, గడ్డం లలిత, పంబాల స్వామి, పట్నం మర్రి విజయ్, ఇంజాల పోషయ్య, మంతూర్తి మల్లయ్య, సూర మోగిలి కుమార స్వామి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొనారు.

# గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి
## డివైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 04:**
కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మండల కేంద్రంలోని సెంటర్లో డివైఎవ్ జిల్లా ఉపాధ్యాక్షులు మంద సుచందర్ ఆద్వర్యంలో ఎర్రగట్టు గుట్ట పెంటర్లో రాస్తారోకో నిర్వహించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం గ్యాస్ ధర410 ఉంటే ఇప్పుడు 1174కు అడ్డగోలుగా నిత్య అవసర ధరలతో పాటు గ్యాస్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచడం సామాన్య ప్రజల నడ్డి విరచడమేనని అన్నారు. మోడీ పాలనలో సామాన్య వంట గదుల్లో మంటలు రేగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రజలపై దొంగ తనంగా దాడి చేస్తుందని అన్నారు. ద్రవ్యోల్బనంను కట్టడి చేయలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని కేంద్ర ప్రభుత్వం అసమర్ధ పాలనపై బిఆర్ఎస్ ఎప్పుడూ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎవ్ నాయకులు మౌనిక, సుస్మిత, పోతరాజు కర్ణ, రమేశ్, రమణారెడ్డి, గోల్కొండ శివ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరబోతుంది
## డబుల్‌బెడ్ రూమ్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన తూర్పు ఎమ్మెల్యే

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 12 డివిజన్లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చొరవతో జర్నలిస్టుల కోసం గత సంవత్సరం మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి జర్నలిస్టు సొంతింటి కల నెరవేరబోతున్న తరుణంలో శనివారం స్థానిక కార్పొరేటర్‌తో కలిసి వాటి నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎటువంటి లోపం ఉండకూడదని అధికారులకు తగు సూచనలు, సలహాలు అందిస్తూ డబుల్‌బెడ్ రూమ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కావటి కవిత, చింతాకుల అనిల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



చింతాకుల సునీల్, గోరంట్ల మనోహర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫాంహౌస్ నుంచి రాజకీయం చేసేవాళ్లు దేశాన్ని ఎలా బాగుచేస్తారు..?

- దోచుకోవడం.. దాచుకోవడమే కేసీఆర్ ధ్యేయం..! - ఏకగ్రీవ పంచాయతీలకు పదిలక్షల ప్రోత్సాహం కరువు
- 2024లో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం సాధ్యం - కాంగ్రెస్ మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య



**బచ్చన్నపేట, మార్చి4 ప్రభాతవార్త :** తెలంగాణ రైతుల ప్రజల కష్టాలు పోవాలంటే మళ్లీ కాంగ్రెస్ రాజ్యం రావాలని, 2024లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడితే అధికారం సాధ్యమవుతుందని మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య స్పష్టం చేశారు. శనివారం బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరులో సిద్దేశ్వరస్వామి పూజలు నిర్వహించారు. అనంతరం జోడో యాత్రను ప్రారంభించి కొడ్వటూరు, కేశిరెడ్డిపల్లి, బండనాగారం, బోనకొల్లూరు, లక్ష్మాపూర్, బసిరెడ్డిపల్లి గ్రామాలను సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోనియా గాంధీ తన జన్మదిన కానుకగా తెలంగాణ ప్రకటిస్తే కేసీఆర్ స్వార్ధానికి కుటుంబానికి దోచుకోవడం దాచుకోవడం ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లపాలనలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని దోచుకోవడం, దాచు కోవడం తప్ప అని విమర్శించారు. నేడు రైతాంగం ప్రజలు బాగుపడిందిలేదని బంగారు తెలంగాణ తన కుటుంబానికి పరిమితమైందని ఆరోపించారు. నియోజకవర్గంలో పేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు లేవు, ఇంటికి ఒకపెన్షన్ విధానంతో పెన్షన్లు లేవు, ఇంటికో ఉద్యోగం అన్నదిలేదని, రాష్ట్రంలో కొత్తగా ఉద్యోగాలు ఇవ్వకపోతే ఖాళీ ఉద్యోగాలు లక్షా పదకొండు వేలవరకు ఉన్నాయని వాటిని భర్తీచేయలే కపోయారా అన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయ తీలకు పదిలక్షల ప్రోత్సాహం ఇస్తానని రాష్ట్రంలో ఏ పంచాయతీకి ప్రోత్సాహం ఇవ్వలేకపోయారన్నారు. బీహార్ నుంచి వలస వచ్చిన కేసీఆర్ రాష్ట్రంను దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఇక రైతాంగాన్ని మోసం చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. జనగామ పోరాటాల గడ్డగా ఉద్యమాలు చేస్తే నేడు వలసవాది ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డి గెలిచి ఈ ప్రాంత పేద భూములన్నీ కబ్జాలు చేసి దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ హయాంలో ఊరూరా ఎన్ని అభివృద్ధి, సంక్షేమ పనులు చేశామో యాత్ర ద్వారా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఐదువందలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ చేయడం, 3వేలు ఇంటికి ఒకటే కాకుండా అర్హులైన వారందరికి అందచేస్తామన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, నాయకులు నిడిగొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణరెడ్డి, మహిపాల్‌రెడ్డి, గట్టుమల్లేశం, రామిని మదన్, చెరుకూరి శ్రీనివాస్, మహత్మాచారి, రాజయ్య, అల్వాల ఎల్లయ్య, మహేందర్, బాల్నె రాజేష్, కర్ణాకర్‌రెడ్డి, లక్ష్మయ్య, దేవరకొండ రమేష్, జంగిటి నరేష్ పాల్గొన్నారు.

# కంచనపల్లి సొసైటీ అక్రమాలపై విచారణ జరపాలి

- సర్వసభ్య సమావేశానికి కాలయాపన - డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకుల ధర్నా



**రఘునాథపల్లి, మార్చి4 ప్రభాతవార్త :** మండలంలోని కంచనపల్లి, ప్రాథమిక సహకార సంఘంలోజరిగిన అక్రమాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సొసైటీ కాంగ్రెస్ డైరెక్టర్లు, ఆ పార్టీ నాయకులు శనివారం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సొసైటీ చైర్మన్, సీఈవో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని కార్యాలయం ముందు బైఠాయించి నినాదాలు చేశారు. సొసైటీకి సంబంధించిన రూ.1.35కోట్ల నిధులు గోల్‌మాల్ చేశారని, వాటి గురించి అడిగితే పొంతనలేని సమాధానాలు ఇస్తున్నారని విమర్శించారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నుంచి గెలుపొందిన చైర్మన్ చీమలపాటి రవీందర్ ఎమ్మెల్యే రాజయ్య ప్రలోభాలకు ఆకర్షితుడై బీఆర్ఎస్‌లో చేరి అనేక అక్రమాలు చేశాడని ఆరోపించారు. కెనాల్లో కోల్పోయిన సొసైటీ భూమికి వచ్చిన పరిహారం, ధాన్యం, మక్కల కొనుగోళ్ల కమిషన్, ఫర్టిలైజర్, సుతినికి వచ్చిన నిధులు కాజేశారన్నారు. దీనిపై ఎమ్మెల్యే రాజయ్య రైతులకు సమాధానం చెప్పాలన్నారు. 3550మంది సభ్యులు గల సొసైటీ మూడు సంవత్సరాలుగా పెద్దఎత్తున అవినీతి జరిగిందని ఇందుకు బాధ్యులైన చైర్మన్, సీఈవో, వైస్ చైర్మన్‌లపై ఉన్నతాధికారులు సమగ్రమైన విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్‌చ ఏశారు. అధికారులు విచారణ చేపట్టకుంటే కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నాలో సొసైటీ డైరెక్టర్లు అయిత జయరాములు, కావటి భాస్కర్, మేడిపల్లి వెంకటేశ్వర్లు, గొరిగె వెంకటేశ్వర్లు, గూడెల్లి మహేష్, సౌందర్య, పసుల ఏలియా, జిల్లానాయకులు మేకల నరేందర్, లింగాల జోగారెడ్డి, కోళ్లరవిగౌడ్, రాపోలు రామ్మూర్తి, అల్లిబిల్లికృష్ణ, గుగులోతు కొమురెల్లి, కర్ణాకర్‌రెడ్డి, ఎండి.షబ్బీర్, తోటకూరి రమేష్, వల్లాల అశోక్, వెంకటస్వామి, లోనె సోమాజీ, గొల్లూరి పృథ్వీ, లోనె రవీందర్, ఒరుగంటి మనోహర్, బాలపురిరాజేందర్, కొడగాని దశరథ, వంగ రవి, పురుషోత్తం, కదుదల రాజు, భిక్షపతి పాల్గొన్నారు.

# దేశంలో మన రాష్ట్రం మొదటిస్థానంలో ఉంది

- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



అక్కపెల్లిగూడెం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.125లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీరోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించి రూ.20లక్షల అంచనా వ్యయంతో మంజూరై నూతనంగా నిర్మించనున్న జీపీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి4 ప్రభాతవార్త :** సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.15లక్షలతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన నూతనంగా నిర్మించనున్న అంతర్గత సీసీరోడ్డు నిర్మాణానికి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మరమ్మతు పనులకు, ఎంపీ ల్యాడ్స్ నిధులనుంచి రూ.10లక్షల అంచనా వ్యయంతో మంజూరైన రెండు యాదవసంఘం కమ్యూనిటీ భవనాల నిర్మాణం పనులకు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా అనంతరం అక్కపెల్లిగూడెం గ్రామంలోస్థానిక సర్పంచ్ కదుదుల జ్యోతి నర్సిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్యమాట్లాడుతూ పల్లెప్రగతి అనే వినూత్నమైన కార్యక్రమం ప్రవేశపెట్టి పల్లెప్రగతి ద్వారా దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలోనే ప్రతీ గ్రామానికి ఒక నర్సరీ, ఒక వైకుంఠధామం, ఒక పల్లెప్రకృతివనం, సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్‌యార్డు, క్రీడాప్రాంగణం వంటి మౌలిక సదుపాయలతోపాటు ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ వంటి సదుపాయాలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రజాహిత సంక్షేమ కార్యక్రమాల అభివృద్ధి కార్యక్రమాలు అమలులో రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్ జక్కుల పరుశరాములు, ఎంపీటీసీ నెలమంచి శైలజ అజయ్‌రెడ్డి, నాయకులు తోట వెంకన్న, నియోజకవర్గ అధికార ప్రతినిధి నాగరబోయిన శ్రీరాములు, బొంకూరి మహేష్, డా.మౌనిక, పీఆర్ ఏఈ రామకృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ పంపిణీ

**జఫర్‌గడ్, మార్చి4 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ పదవ తరగతి చదువుతున్న 45మంది విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్ అందచేశారు. మాదిరి ప్రశ్నపత్రం ఆధారంగా ఈస్టడీ మెటీరియల్స్ రూపొందించారు. ఈసందర్భంగా హెచ్ఎం గణేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్టడీమెటీరియల్‌ను ఉపయోగించుకుని మంచి మార్కులు పొంది జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలువాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి.వేణుగోపాల్, పి.వేణుగోపాల్, బాలప్రతాప్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, జి.సుస్మిత తదితరులు పాల్గొన్నారు.




# ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌పై హత్యకేసు నమోదుచేయాలి

-బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ



**కొడకండ్ల, మార్చి4 ప్రభాతవార్త :** ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌పై హత్యకేసు నమోదు చేయాలని, అలాగే ప్రీతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5కోట్ల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ డిమాండ్‌చేశారు. జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలో ప్రీతి కుటుంబ సభ్యులను శనివారం బీసీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి వారిని పరామర్శించి ప్రీతి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవికృష్ణగౌడ్ మాట్లాడుతూ డాక్టర్ ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌పై హత్యకేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతి మరణానికి కారకులైన కాకతీయ మెడికల్ కాలేజీ హెచ్ఓడి, ప్రిన్సిపాల్, ఎంజీఎం సూపరింటెండెంట్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. ప్రతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తక్షణమే ఐదుకోట్ల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, విద్యార్థిసంఘం కాకతీయ యూనివర్శిటీ ఇన్‌చార్జి అరేగంటి నాగరాజుగౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు, జిల్లా యూత్ అధ్యక్షులు బసనబోయిన మురళి, దోర్నకల్‌నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం రాకేష్, మరిపెడ మండల యూత్ అధ్యక్షులు దేవరశెట్టి శ్రీకాంత్, నాగార్జున పాల్గొన్నారు.

# జిల్లా విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల నిరసన



**జనగామ టౌన్, మార్చి4 ప్రభాతవార్త :** జిల్లా విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని కరెంట్ ఎస్ఈ కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. జనగామ జిల్లా విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) జనగామ జిల్లా అధ్యక్షుడు చెట్టిపల్లి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లాకేంద్రంలోని విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో విద్యుత్ కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వీరు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. విద్యుత్ ఉద్యోగుల గత ఫిట్మెంట్‌కు ధీటుగా మెరుగైన ఫిట్మెంట్ ఇవ్వాలని, ఆర్టిజన్ ఉద్యోగుల పర్సనల్ పేను బేసిక్ పేలో కలిపిన అనంతరం పే ఫిక్సేషన్ చేయాలని, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ ఖాతాలుగా మార్చాలని, సింగిల్ మాస్టర్ స్కేలు అమలు పర్చాలని, డౌన్‌గ్రేడ్ అయిన ఇంజనీర్లకు అప్‌డేట్ చేస్తూ ప్రమోషన్లు ఇవ్వడంలో న్యాయం చేయాలని యాజమాన్యం రాతపూర్వకంగా ఇదివరకే అంగీకరించినా యాజమాన్యం స్పెషల్ గ్రేడ్ ఫోర్‌మెన్ పోస్టులను తక్షణమే మంజూరు చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

# ఈద్గాలో సీసీరోడ్డు వేయాలని ఎమ్మెల్యేకు వినతి

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి4 ప్రభాతవార్త : మండలంలోని ప్రతి గ్రామంలోగల ముస్లిం మైనార్టీలకు చెందిన శ్మశాన వాటికలకు ప్రహరీ గోడలు, కమ్యూనిటీ హాళ్లు, ఈద్గాలోకి సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే రాజయ్యకు కోఆప్షన్ సభ్యుడు ఎండి.మైబూబ్ పాషా ఆధ్వ ర్యంలో ముస్లిం



పెద్దలు వినతిపత్రంను శనివారం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి గ్రామంలోని శ్మశాన వాటికలకు ప్రహరీగోడలు లేకపోవడంతో భూమి ఆక్రమణలకు గురవుతున్నదని, వాటి యందు పందులు, కుక్కలు, ఇతర పశు వులు సంచరిస్తు అపవిత్రం చేస్తు న్నాయని, ప్రహరీగోడల ఆవశ్య కత ఉందన్నారు. శివునిపల్లి గ్రామంలో మసీద్‌కు సంబంధించిన కొంత భూమి ఆర్ అండ్ బి రోడ్డు విస్తర ణలో కోల్పోవడం జరిగిందని, మిగి లిన భూమిలో కమ్యునిటి హాల్ కావాలని కోరారు. ఈద్గాలోపల దారి సరిగా లేక నమాజుకు వచ్చే వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నా యని, ఈద్గా లోపల దారిపొడవున సీసీరోడ్డు వేయించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మోసిన్ అలీ, ఎండి.దస్తగిరి, సయ్యద్ అంజద్, బాబా పాల్గొన్నారు.

# పీఆర్‌టీయుటీఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

జనగామ టౌన్, మార్చి4 ప్రభాతవార్త : ఉపాధ్యాయ సమస్యలనుపరిష్కరించడంలో ముందుండే సంఘం పీఆర్‌టీయుటీఎస్ అని జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. పీఆర్‌టీయుటీఎస్ జనగామ మండలశాఖ అధ్యక్షుడు బొగ్గారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి శాసనమండలి ఎన్నికల ప్రచారంను పలు పాఠ శాలల్లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి హాజర య్యారు. ఈసందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయ సమస్యలనుపరిష్కరించడంలో ముందుండే సంఘం పీఆర్‌టీయుటీఎస్ సంఘం అని, ఈనెల 13న జరిగే శాసనమండలి ఎన్నికల్లో పీఆర్‌టీయుటీఎస్ సంఘం అధికారిక అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి ప్రథమ ప్రాధా న్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కారనయదర్శి జలీల్, రాష్ట్ర బాధ్యులు



పసునూరి సోమరాజు, కృష్ణమూర్తి, గైని విజయ, సారయ్య, ఉస్మాన్, నీత, నర్సిరెడినడ, లింగాలఘణపురం మండల బాధ్యులు ఐత నర్సింహులు, సత్యనారాయణపాల్గొన్నారు.

# నేడు సీజేఐటీలో కృతజ్ఞత పూర్వక దివ్యబలిపూజ



జనగామ రూరల్, మార్చి4 ప్రభాతవార్త : జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తు జ్యోతి కళాశాలలో ఈనెల 5వ తేదీ (ఆదివారం) సాయంతం కృతజ్ఞత దివ్యబలిపూజ నిర్వహించ నున్నట్లు కళాశాల డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టిన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాల 25సంవత్సరాలు పూర్తి చేసుకోవడం దేవుని అత్యున్నత ఆశీర్వాదంతోనే సాధ్యమైందని, అందుకు ఆ ప్రభువుకు కృతజ్ఞత చెల్లించేందుకు ఈ దివ్యబలిపూజ జరుపనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి వరంగల్ దయాసిస్ బిషప్ రెవరెండ్ డా.ఉడుముల బాల ముఖ్య అతిథిగా హాజరై ఈ దివ్యబలిపూజను జరుపనున్నట్లు ఆయన తెలియచేశారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు , ఉమ్మడి వరంగల్, ఖమ్మం పరిధిలోని ఫాదర్స్, సిస్టర్స్ పాల్గొననున్నట్లు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



పాలకుర్తి, మార్చి4 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ యువజన నాయకుడు గాదెపాక ప్రశాంత్ శనివారం మరణించడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్లనాగిరెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఆయనవెంట జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షులు నవీన్, నాయకులు ఉన్నారు.

# జనవాసాల మధ్య మూగజీవువల వధ

**యథేచ్ఛగా అక్రమ గోవధ**

**పట్టించుకొని జీపీ అధికారులు**

**దుర్గంధం వెదజల్లుతున్న పరిసర ప్రాంతాలు**

**పోలీసులు నిఘా ఏర్పాటు చేయాలని పలువురి డిమాండ్**



ఏటూర్‌నాగారం, మార్చి 04,ప్రభాతవార్త: మండల కేంద్రంలో జనవాసాల మధ్యమూగ జీవాల వధ నిర్వహిస్తున్నా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడ లేదని పలువురు విమర్శిస్తున్నారు. గో వధ నిషేధం వున్న ఏటూర్ నాగారం మండలంలో మాత్రం అక్రమంగా యథేచ్ఛగా మూగ జీవాల వధ నిర్వహిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహ రిస్తుండటంతో పలు అను మానాలు వ్యక్తమవు తున్నా యి. పలు మార్లు అక్రమం గా పశు వులను తరలిస్తు న్న పలు వాహనాలను పలు కేసులలో దొంగత నంగా మూగజీవులను తీసు కొచ్చి వధించగా, పోలీసులు వీరిని అదుపులోకి తీసుకొని విచారించిన అక్రమ ధనార్జనే ధ్యేయం గా మూగజీవాల వద మండల కేంద్రంలో జోరుగా సాగుతోంది. జనవాసాల మధ్య మూగ జీవాల వద నిర్వహిస్తుండటంతో పరిసర ప్రాంతాలు ఈ గలు, దోమలుతో దుర్గంధం వెదజల్లుతుంది. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు కాసులకు కక్కుర్తి పడి మూగ జీవాల కళేబ రాలను, వ్యర్థాలను చెత్తను తరలించే ట్రాక్టర్‌ల లో తరలిస్తుండటంతో రోడ్ల వెంట దుర్గంధం వెదజల్లుతుంది. పోలీస్ అధికారులు, గ్రామ పం చాయతీ అధికారులు నిఘా ఏర్పా టు చేస్తే ఎన్నో కేసులు వెలుగులోకి వచ్చే అవ కాశం ఉందని తద్వారా మూగ జీవాలను కాపా డుకోవచ్చని పలు వురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు, పోలీసులు దృష్టి సారించి అక్రమ పశువుల రవాణాను నివారించి జనావాసాల మధ్య వధను నిషేధించాలని కోరుతున్నారు.

## పాలకుర్తి వార్త

### కేసీఆర్ కృషితోనే విద్యారంగం అభివృద్ధి



బచ్చన్నపేట, మార్చి4 ప్రభాతవార్త : సీఎం కేసీఆర్‌కృషి మేరకే ప్రభుత్వ విద్యారంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని జనగామ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు అన్నారు. మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అటల్ థింకరింగ్ ల్యాబ్‌తోపాటు సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. అట్టహాసంగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టిసారించి కోట్లాదిరూపాయలు మంజూరు చేశారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన ఊరు మనబడి పథకం మన తెలంగాణలో అమలవుతున్నదన్నారు. ఈపథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలన్నీ పూర్వ వైభవం సంతరించుకోనున్నాయన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడంతోపాటు మెరుగైన విద్యను అందించేందుకు కృషి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ గౌసియా, ఆదర్శపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



బచ్చన్నపేట, మార్చి4 ప్రభాతవార్త : ప్రాథమిక పాఠశాల పడమటికేశ్వాపూర్‌లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సతీష్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడే తత్వం అలవర్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని చదువు చెప్పిన పాఠశాలకు గురువులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచిపేరు తీసుకరా వాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కరుణాకర్, శ్రీదేవి, నీలిమ, అతిథులు గొట్టెకనకయ్య, శేఖరయ్య పాల్గొన్నారు.

# మాట్లాడే పదజాలాన్ని నేర్చుకో..!

**-కొత్త బిచ్చగాడు పొద్దెరగడు..?**

**-గోరికొత్తపల్లి బిఆర్ఎస్ అధ్యక్షుడు**

**మటికే సంతోష్**

రేగొండ, మార్చి 4, ప్రభాతవార్త

మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య మట్లాడిన పదజాలాన్ని మార్చుకోవాలని గోరికొత్తపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మటికే సంతోష్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులో సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు అందరికీ కల్పించింది కానీ వ్యక్తిగత దూషణలు మానుకోవాలని హెచ్చరించారు. గత వారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సభలో జరిగిన సవాలుకు ప్రతి సవాలుగా నిలబడిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి సవాల్ విసిరినట్లు తెలిపారు. సవాల్‌పై ప్రతి మండలకేంద్రంలోని ప్రతి సవాలుగా కార్యకర్తల ఆధ్వర్యంలో మాట్లాడడం జరిగిందన్నారు. కానీ అసభ్యకరమైన పదజాలాలతో అగౌరవపరిచే విధంగా మాట్లాడకూడదని ఒక పార్టీ మండల అధ్యక్షునిగా ఉండి రాజకీయ నేతగా అసభ్య పదజాలంతో మాట్లాడొద్దని హితవు పలికారు.



రాజకీయంలో 28సంవత్సరాలుగా వివిధ పదవులు చేపట్టిన కానీ అగౌరవంగా ఎక్కడ కూడా ప్రస్తావన తీసుకురాలేదని అన్నారు. కొత్త బిచ్చగాడు పొద్దెరగాడు..? రూగొండ మండలకేంద్రంలో ఐదు సంవత్సరాలు సర్పంచ్‌గా చేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చేయడం వల్ల రాజకీయంగా ఎదిగినట్లుగా ఊహించికుంటున్నట్లు సరైన పద్ధతి కాదని ఎద్దేవా చేశారు. వ్యక్తిగతంగా దూషించినప్పుడు వ్యక్తి గురించి పూర్తి స్థాయిగా తెలిసనాకే మాట్లాడాలని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని హెచ్చరించారు. మాపై వ్యక్తిగత దూషణ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.మీరాజకీయ అనుభవం ఎంతోనని మండల ప్రజలకు తెలుసన్నారు. 1995లో ఎంపిటీసీగా వ్యవహరించినప్పుడు గండ్ర సత్యనారాయణ రావు జడ్పీటీసీగా ఉన్నడని తనతో పది సంవత్సరాల అనుభవం నాకు ఉందన్నారు. గండ్ర సత్యనారాయణ రావు నీకంటే నాకే ఎక్కువ తెలుసని అన్నారు. రేగొండ సర్పంచ్‌గా చేసి ఎంత అవినీతికి పాల్పడ్డావో, ప్రజల సోమ్మును ఎంత తిన్నావో ప్రజలకు తెలుసన్నారు. ఇల్లు కట్టుకునే సమయంలో గండ్ర సత్యనారాయణ రావు ఎంత ఆర్థిక సహాయం చేశాడో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఏదైనా విషయం తెలిస్తే మాట్లాడాలి కానీ ఏదో మాట్లాడినట్లు ఉండకూడదని డిమాండ్ చేశారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు. ఈసమావేశంలో జగ్గయ్యపేట సర్పంచ్ పాతిపల్లి సంతోష్, గోరికొత్తపల్లి బిఆర్ఎస్ కమిటీ అధ్యక్షులు రఘుసాల తిరుపతి, దామరంచపల్లి సోషలన మీడియా కన్వీనర్ బొట్ల స్రామాట్, వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ రావు, రామారావు, ఒడ్డేల రాజు, మాచపాక రమేష్, లింగాల సుధాకర్, శ్రీనివాస్, చింతం కిరణ్, అమ్ముల రాజయ్య, నాయకులు సూదరబోయిన విష్ణు యాదవ్, మారబోయిన చందు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు

భూపాలపల్లి, మార్చి04, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సింగరేణి మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించినట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారం తెలిపారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకొని పలు పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి ఈనెల 8న జరిగే కార్యక్రమంలో బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, సేవా కో ఆర్డినేటర్ ప్రవీణ్, కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ మల్లిక్ ఉత్తమ్, సేవా కార్యదర్శి జి లక్ష్మి, సేవా సభ్యులు పుష్పలత, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా పార్టీ బీమా

రాయపర్తి, మార్చి 4, ప్రభాతవార్త



కార్యకర్తలకు అండగా టిఆర్‌దెస్ పార్టీ బీహా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. రాయపర్తి మండలం కొండూరు గ్రామం భోజ్యనాయక్ తండాలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గుగులోతు రవి, ఇటీవల మరణించగా, పార్టీ సభ్యత్వం బీఆర్ఎస్ పార్టీ నుంచి రెండులక్షల రూపాయలు విలువైన భీమా చెక్కును మృతుని భార్య విజయకు శనివారం హన్మకొండలోని మంత్రి ఎర్రబెల్లి నివాసంలో ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిర్ర ఉపేంద్ర పాల్గొన్నారు.

# హరీష్‌రెడ్డికి మరో మారు జాగృతి బాధ్యతలు

**గుర్తించిన జాగృతి**

**అధ్యక్షురాలు కవితక్క**

**హరీష్‌రెడ్డికి అభినందనల వెల్లువ**

భూపాలపల్లి, మార్చి04, ప్రభాతవార్త

తెలంగాణ జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడుగా మాడ హరీష్‌రెడ్డిని మరో మారు నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాలు జారీ చేశారు. జాగృతి కార్యకలాపాలను జిల్లాలో విస్తృతంగా నిర్వహించటంతో పాటు, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మాడ హరీష్‌రెడ్డికి గతంలో తెలంగాణ జాగృతి పదవిని అప్పగించారు. గత కొన్నేళ్లుగా తెలంగాణ జాగృతిని విస్తృత పరచటంతో పాటు బిఆర్ఎస్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పలు సామాజిక, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. 2009 మలి దశ తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంకు



ఆకర్షితుడైన మాడ హరీష్‌రెడ్డి తన ప్రస్థానంను ఆరంబించారు. 2009 నుండి 2012 వరకు టిఆర్ఎస్‌విలో క్రియాశీలక పాత్ర పోషించి విద్యార్థుల సమస్యలపై అనేక పోరాట కార్యక్రమాలను చేపట్టారు. 2012లో దాస్యం విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో కవితక్క సమక్షంలో చేరాడు. 2012 నుండి 2013 వరకు తెలంగాణ జాగృతి కార్యకర్తగా 2013 నుండి 2014 వరకు భూపాలపల్లి తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం పట్టణ, మండల అధ్యక్షునిగా పనిచేయగా 2014 నుండి 2015 వరకు టిజేఎస్ఎఫ్ నియోజక వర్గ ఇంచార్జీగా 2015 నుండి 2017 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా టీజేఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా, 2017 నుండి 2023 వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిజేఎస్ఎఫ్ అధ్యక్షుడుగా కొనసాగారు. తాజాగా మరో మారు అవకాశం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు కవిత రెండవ సారి జిల్లా అధ్యక్షునిగా నియమించబడిన హరీష్‌రెడ్డిని అభినందించారు. తన నియామకంకు సహకరించిన జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, రాజీవ్‌సాగర్, కోరబోయిన విజయ్‌కుమార్, మంచాల వరలక్ష్మి, పసుల చరణ్, అనంతుల ప్రశాంత్, మునికుంట్ల ఐలేష్‌కుమార్‌లకు టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడుగా రెండవ సారి నియమించబడిన మాడ హరీష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాగృతి అధ్యక్షుడుగా మారో మారు ఎన్నికైన మాడ హరీష్‌రెడ్డిని పలువురు టిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించిన డిఎస్‌పి

రేగొండ, మార్చి 4, ప్రభాతవార్త



రేగొండ మండలంలోని కొడవటంచ గ్రామంలో జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పాట్లను భూపాలపల్లి డిఎస్‌పి అడ్లూరి రాములు చిట్యాల సిఐ పులి వెంకట్, రేగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డితో కలిసి శనివారం జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం డిఎస్‌పి రాములు మాట్లాడుతూ..బ్రహ్మోత్సావాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు రవానా సూచించేటువంటి ప్లెక్సీలను వివిధ గ్రామాలలో వాట్సాప్ గ్రూపుల ద్వారా అవగాహన కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వారివెంట ఆలయ కమిటీ ఛైర్మన్ మాదాడి అనిత-కరుణాకర్ రెడ్డి, ఆలయ ఈఓ బిల్ల శ్రీనివాస్, సర్పంచ్ పబ్బ శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ పాలక వర్గ సభ్యులు పోగు సుమన్, లింగయ్య, ఓదేలు, శివాజీ, సదానందం, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయాలి

భూపాలపల్లి, మార్చి04, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలసీ వీడియో కాన్ఫరెన్స్‌ను తెలంగాణ రాష్ట్ర మంత్రులు శనివారం నిర్వహించారు. తెలంగాణలోని 33 జిల్లాలలో కంటి వెలుగు, రెండు పడక గదుల నిర్మాణాలు, పోడు భూములు, 58,59, 76,118 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయవలసిన క్రమబద్దీకరణ, తెలంగాణకు హరితహారం, ఆయిల్‌ఫామ్ పంట సాగు వంటి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ సురేందర్‌రెడ్డి, అడిషినల్ కలెక్టర్ టిఎస్ దివాకర, డిఎఫ్ఓ లావణ్య, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాం, డీఏఓ విజయభాస్కర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్రభోద్ అచ్యుత్ ఆద్యాత్మిక శిక్షణ

భూపాలపల్లి, మార్చి04, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటి ఆధ్వర్యంలో మాస్టర్ ప్రభోద్ అచ్యుత్ గారిచే ఆద్యాత్మిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంజూర్‌నగర్‌లోని సింగరేణి పంక్షన్ హాల్‌లో జరిగిన ఆద్యాత్మిక శిక్షణ కార్యక్రమంకు బ్రహ్మర్షి పితామహా సుభాస్ పత్రీజి గారి దివ్య ఆశిస్సులతో మాస్టర్ ప్రభోద్ అచ్యుత్ ప్రసంగం ఆద్యంతం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. అంతేకాకుండా పట్టణంలోని వందలాది మంది ఆద్యాత్మిక శిక్షణ కార్యక్రమంకు హాజరయ్యారు.

# ఫామాయిల్‌లో సాగుతో అధికలాభాలు

**-వ్యవసాయ క్లస్టర్ అధికారి రమేష్**

కురవి,మార్చి04,(ప్రభాతవార్త): రైతులు ఒకేపంట సాగుచేయడం వలన దిగుబడి రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతుల లాభాలకోసం ఫామాయిల్ సాగుచేయాలని చెప్పడంతో ఇటీవల కొంతమంది రైతులు ఫామాయిల్‌ను సాగుచేస్తున్నారని దీంతో అధిక లాభాలు వస్తాయని వ్యవసాయ క్లస్టర్ అధికారి మాలోతు రమేష్ అన్నారు. శనివారం మండలంలోని నారాయణపురం గ్రామంలో



రైతులు సాగుచేస్తున్న ఫామాయిల్ తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులను ప్రభుత్వం ప్రోత్సహించేవిధంగా వ్యవసాయ రంగానికి ప్రత్యేక సహకారాన్ని అందిస్తుందని, సాంప్రదాయబద్ధమైన నూనెగింజల కన్నా ఫామాయిల్ పంట దిగుబడి నాలుగు నుండి ఐదు రెట్ల దిగుబడి వస్తుందన్నారు. ఈ పంట వలన నాలుగో సంవత్సరం నుండి 30వ సంవత్సరం వరకు నిరంతరాయంగా దిగుబడి వస్తుందని అన్నారు. ఫామాయిల్ సాగుచేసిన నాటి నుండి మూడు సంవత్సరాల వరకు అదేసాగుభూమిలో ఇతర వాణిజ్య పంటలు వేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలి



మరిపెడ,మార్చి04,(ప్రభాతవార్త): మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామవిలాస్ కాలనీలో రోడ్డువిస్తరణలో భాగంగా జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపుల ఉన్న ప్రహరిగోడలు తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటి అభివృద్ధి చెందుతున్నందున ఇరుకుగా ఉన్న రోడ్లను 40ఫీట్లు చేయాల్సిన అవసరం ఉదన్నారు. అందుకు అనుగుణంగా ప్రజలు సహకరించాలన్నారు. సకాలంలో ఇంటి నల్లాలు, వ్యాపార పన్నులు చెల్లించి మున్సిపాలిటి సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణరెడ్డి, డాక్టర్ రవి, వార్డు కౌన్సిలర్ ఉరుకొండ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది గణేష్,నాగరాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో వందశాతం ఫలితాలు సాదించాలి



మరిపెడ,మార్చి04,(ప్రభాతవార్త): పదవ తరగతి ఫలితాల్లో 100శాతం సాదించాలని జిఈసిఓ విజయకుమారి అన్నారు. శనివారం మండలంలోని గిరిపురం కేజీబీవీ పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో నిర్వహించబోయే పనులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని ఉజ్వల భవిష్యత్తు నేపథ్యంలో 2023పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కేజీబీవీ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాదించాలని కోరుతున్నట్లు ఆమె పెర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ అరుణ్‌కుమార్, మరిపెడ తహశీల్దారు పిల్లి రాంప్రసాద్, ప్రిన్సిపల్ మాధవి, అద్యాపకబృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాంపై దాడి హేయమైన చర్య

కురవి,మార్చి04,(ప్రభాతవార్త): మండలంలోని డబుల్‌బెడ్‌రూంలలో జరిగిన అవకతవకలపై ప్రశ్నించిన కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆదాంపై దాడి చేయడం హేయమైన చర్య అని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రజినికాంత్, యువజన నాయకుడు బానోత్ రమేష్‌నాయక్‌లు అన్నారు. శనివారం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆదాంను పరామర్శించి మాట్లాడారు. ఆదాంకు కాంగ్రెస్ పార్టీ అండగాఉంటుందని, మనోధైర్యాన్ని కోల్పోవద్దని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. దాడికి పాల్పడ్డవారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు కోరారు. వారి వెంట నాయకులు కొర్ని అనిల్, కార్తిక్, యాకుబ్‌పాషా, మామిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి



మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి04,(ప్రభాతవార్త): పురుషాదిపత్యాన్ని స్థిరీకరిస్తున్న మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిఒడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన అనసూయ పిలుపునిచ్చారు. శనివారం ప్రగతిశీల మహిళా సంఘం పట్టణకమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కోర్టు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంఘం పట్టణ కార్యదర్శి ఎండి కవిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారన్నారు. విద్యాలయాల్లో ర్యాగింగ్ పేరుతో వికృత చేష్టలు చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా పాలకులు మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన చట్టాలను అమలు చేయాలని కోరారు. నాయకులు బాబన్న, హెచ్.లింగన్న, మంద పద్మ, సామ రజిత, ఎస్.కవిత ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కుక్కముడి అనిత, జయమ్మ, జయలచ్చమ్మ, కోమల, శ్రీలత, ఉమ, పద్మ, సునిత,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ కుటుంబానికి సాయం



డోర్నకల్,మార్చి04,(ప్రభాతవార్త): రెండు నెలల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన ఫొటోగ్రాఫర్ వడ్డె శ్రీనివాస్ భార్య మానసకు ఫోటోగ్రఫి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె హుస్సేన్, ఉమ్మడివరంగల్ జిల్లా అధ్యక్షుడు లింగమూర్తిలు 1.40లక్షల చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఫొటోగ్రాఫర్స్ ఐక్యతగా ఉంటూ ఫొటోగ్రఫి భరోసా పథకాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్క ఫొటోగ్రాఫర్ 10రూపాయలు ఇస్తూ ఇలా జమ అయిన మొత్తాన్ని మరణించిన ఫొటోగ్రాఫర్‌కు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 45మంది మృతుల కుటుంబాలకు భరోసా ద్వారా సహాయం చేయడం జరిగిందన్నారు. అనంతరం రాజమండ్రి ప్రింటోనిక కలర్‌ల్యాబ్ మురళి పంపించిన రూ.10వేల చెక్కును కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నీలం రమేష్, సహాయ కార్యదర్శి ఎండి నాసర్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ఎండి అజీమ్ మండల ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

**-హోలి వేడుకలకు ఆటంకాలు కల్గించొద్దు**



మహబూబాబాద్ రూరల్,మార్చి04,(ప్రభాతవార్త): గత కొన్ని రోజుల నుండి వివిధ ప్రాంతాలల్లో పిల్లలపై కుక్కల దాడులు పెరిగిపోతున్నాయని ఇలాంటి సమయంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని మహబూబాబాద్ రూరల్ ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లాకేంద్రంలోని రూరల్‌పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. హోలీ వేడుకలను పురస్కరించుకొని ప్రజలకు ఎలాంటి ఆటంకాలు సృష్టించకుండా జరుపుకోవాలని, కొంతమంది రోడ్లకు అడ్డంగా బండరాళ్లతో పాటు, ముళ్లకంచెలు, కట్టెమొద్దులు వేస్తున్నారని వీటి వలన ప్రమాధాలు జరుగుతాయని తెలిపారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామాలల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఇప్పటికే ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు రావడం, చెరువులు నిండుతున్నాయని ఇలాంటి సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిల్లలు చెరువులు, కెనాల్‌కాలువల ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## అంతర్జాతీయ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



మహబూబాబాద్ రూరల్,మార్చి04,(ప్రభాతవార్త): గత అనేక సంవత్సరాలుగా కార్మికుల శ్రమదోపిడి చేస్తూ 14గంటల నుండి 18గంటల వరకు వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ప్రగతిశీల మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గుజ్జు కృష్ణవేణి అన్నారు. శనివారం మండలంలోని బ్రహ్మణపల్లి లక్ష్మీపురం,రంగసాయిపేట, లక్ష్మీపురం గ్రామాలల్లో సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవంలో భాగంగా గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కార్మికుల శ్రమదోపిడితోనే ఫ్యాక్టరీలల్లో అవమానాలు, అణిచివేతలు, వివక్షతను ఎదుర్కుంటున్న మహిళా కార్మికుల నెత్తురుదారపోసిన వారి హక్కుల కోసం పోరాడాలని అన్నారు. ఈ నెల 1 నుండి 8వరకు గ్రామగ్రామాన అంతర్జాతీయ మహిళా పోరాట దినంగా జరుపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి, నిర్మల, విమల, మాలోతు శాంతి,జయమ్మ,జ్యోతి,సుగుణమ్మ,అరుణ,మంజుల, బుజ్జి,భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బద్రుమృతి పార్టీకి తీరనిలోటు



బయ్యారం మార్చి 4 (ప్రభాతవార్త): సిపిఐ పార్టీ మండల మాజీ కార్యదర్శి గుగులోత్ భద్రు మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లాకార్యదర్శి విజయ్‌సారథి అన్నారు. గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాదపడుతున్న భద్రు శనివారం తన స్వగ్రామం సంతులాల్ పోడులో మృతి చెందాడు.పార్దివ దేహంపై ఎర్రజెండాను కప్పి ఘనంగా నివాళ్లులు అర్పించారు. నివాళ్లులు అర్పించిన వారిలో కట్టెబోయిన శ్రీనివాస్ నాదెళ్ల పద్మ సారిక శ్రీనివాస్, జంపాల వెంకన్న, కళింగరెడ్డి, గంగరబోయిన రాజు, మందనపు రాజు,క్రాంతి, బిచ్చునాయక్, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి : జర్నలిస్టులు

నెల్లికుదురు, మార్చి 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని 317 సర్వే నెంబర్‌లోని భూమి అన్యాక్రాంతం అవుతుందని, అందులో నకిలీలు ప్రభుత్వ భూమిని పట్టాలు సృష్టించుకుని ఖబ్జాలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్నారని, తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని మండల జర్నలిస్టులు తహాశీల్దార్ యోగీశ్వర్‌రావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....గతంలో జర్నలిస్టుల నివేసిత స్థలాల కోసం ఇప్పటి కస్తూర్బా పాఠశాలలో స్థలాలు కేటాయించారని, ఐతే అప్పటికే కస్తూర్బా పాఠశాల నిర్మాణం చేపట్టడంతో పాఠశాల మద్యలో నివేసిత స్థలం ఇబ్బందిగా ఉంటుందని, అప్పటి తహాశీల్దార్‌తో పాటు అప్పటి ఎమ్మెల్యే మాలోతు కవిత జర్నలిస్టులకు 317ప్రభుత్వ భూమిలో 374 బదులు కేటాయిస్తున్నట్లు అస్సైన్‌మెంట్ తీర్మాణం చేశారన్నారు. కానీ అప్పటి వరకు ప్రభుత్వ భూమిగా ఉన్న 317లో అప్పటి ఓ ఇంచార్జీ తహాశీల్దార్ భూ ప్రక్షాళన సమయంలో కాసులకు కక్కుర్తిపడి ప్రభుత్వ ఎకరం భూమిని పట్టాగా మార్చారని, ఈ విషయాన్ని కలెక్టర్‌గా ఉన్న గౌతమ్‌కు విన్నవించి, సంబదిత స్థలాన్ని చూపించామన్నారు. కానీ ఇప్పుడు అఎకరం భూమి దాదాపు రెండున్నర ఎకరాల వరకు అక్రమించుకుని మొత్తం స్థలాన్ని గుండుగుత్తగా క్రయవిక్రయాలు జరుపుతున్న క్రమంలో శనివారం అస్థలంలో రాళ్ళను చదును చేయిస్తుండా తహాశీల్దార్‌కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి 317సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు పలువురు పాల్గొన్నారు.

## డ్రోన్‌తో పురుగుమందు పిచుకారీపై ప్రదర్శన

నెల్లికుదురు, మార్చి 4, ప్రభాతవార్త



రైతులు తక్కువ శ్రమతో తమతమ పంటలపై పంట నలుమూలల పరుగు మందులను పిచుకారీ చేసుకోవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి చత్రునాయక్ అన్నారు. శనివారం మండలంలోని వావిలాల గ్రామంలో రైతులకు ఓ ప్రవేట్ కంపెణీకి చెందిన డ్రోన్ ద్వార రసాయనాలను పిచుకారి చేసు విధానంపై అవగాహాణ కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రైతులు డ్రోన్‌ద్వార పిచుకారీ చేయడం వలన పంటలపై మందును సమపాళ్ళతో స్ప్రే చేసుకోవడంతోపాటు తక్కువ సమయంలో 6 నుండి 7 నిమిషాల్లో ఎకరానికి మందును స్ప్రే చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సంచాలకులు లక్ష్మినారాయణ, ఎంఏఓ నెలకూర్తి రవీందర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టరన బొజ్యానాయక్, వావిలాల సర్పంచ్ బొల్లెపల్లి శ్రీనివాస్‌తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి టిపిటిఎఫ్ కృషి

నర్సింహులపేట, మార్చి 4, ప్రభాతవార్త



విద్యారంగ అభివృద్ధికి టిపిటిఎఫ్ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని ఇంచార్జీ ఎంఈఓ గుగులోతు రామునాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో టిపిటిఎఫ్ విద్యాసదస్సు కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ....ఈ నెల 11న పెద్దనాగారం స్టేజీ కేకే గార్డెన్‌లో జరుగు విద్యాసదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిఎచ్ఎస్ ఎచ్ఎం శ్రీలత, కాంప్లెక్సు ఎచ్ఎం రాగిణి, దంతాలపెల్లి ఎచ్ఎం శ్రీనివాస్, సంఘం మండల కార్యదర్శి వేణుగోపాల్, క్రాంతి కుమార్, కొండ్రెడ్డి రమేష్, వెంకటరమరణ, కృష్ణ, శేఖర్, రఘు, విజయపాల్, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితునికి సాయం

తొర్రూరు రూరల్,మార్చి 04, ప్రభాతవార్త



తొర్రూరుకు చెందిన ఆర్టీసీ కండక్టర్ నాగేశ్వర్‌రావు విధులు నిర్వహిస్తున్న సమయంలో బస్సు ప్రమాదం జరిగి విధులు నిర్వహించలేక ఇంట్లోనే ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న 1984-85 పదవ తరగతికి చెందిన తన తోటి స్నేహితులు 100మంది కలసి సుమారు 70వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. నాగేశ్వర్‌రావు త్వరగా కొలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, నాగేంద్రచారి, పెద్దగాని సోమయ్య, చిట్యాల వెంకన్న, గూడెల్లి మదు, నల్లపు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

తొర్రూరు రూరల్,మార్చి04,ప్రభాతవార్త



ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ జిల్లా ప్రజాపరిషత్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కొమ్మన్నపల్లి తండా గ్రామపంచాయతీలో ఉపాధిహామి పథకం ద్వారా మంజూరైన 35లక్షల నిధులతో సీసీరోడ్డు, సైడుకాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మారుమూల ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో పనులు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండ్యరమేష్‌నాయక్, ఉపసర్పంచ్ గుగులోతు మంగి, వార్డు సభ్యులు బీముడు, రవి, గ్రామపార్టీ అద్యక్షుడు బాస్, నాయకులు మోహన్, రవి, మల్లేష్, వినోద్‌కుమార్, సంతోష్, చంటి తదితరులు ఉన్నారు.

## అందుబాటులో వ్యాక్సిన్లు ఉండాలి : అర్డీఓ రమేష్

తొర్రూరు రూరల్, మార్చి 04, ప్రభాతవార్త



రోగులకు ఉపగించే అన్ని రకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేవిధంగా వైద్య అధికారులు చొరవచూపాలని ఆర్డివో రమేష్ అన్నారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీలు చేసి అనంతరం వైద్యసిబ్బందితో మాట్లాడారు. ఆయా ప్రాంతాలల్లో కుక్కలు, కోతులు ప్రజలపై దాడిచేసి గాయపరుస్తున్న తరుణంలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పలురకాల వ్యాక్సిన్‌ల స్టాక్‌పై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో అందించే వైద్యవివరాలను అడిగి తెలుసుకున్నారు. యాంటీ రేబిస్, యాంటీ స్నేక్‌వీనం, హెమినోడోస్ వ్యాక్సిన్లు, ఇతర మందులు అందుబాటులో ఉన్నట్లు వైద్యులు ఆర్డివోకు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో యాంటీ రేబిస్ ఇతర వ్యాక్సిన్లు అందుబాటులో ఉంటాయని, కుక్కలు కరిచినా, కోతులు రక్కినా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉచితంగా వ్యాక్సిన్లు వేసుకోవాలని ఆర్డివో కోరారు. కుక్కలను నియంత్రించేందుకు ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకోచ్చిందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యాదికారులు మీరాజ్, జ్వలిత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అప్పుల బాధతో రైతు యువ రైతు మృతి

నెల్లికుదురు, మార్చి 4, ప్రభాతవార్త



అప్పుల బాదతో మండల కేంద్రానికి చెందిన యువరైతు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ... మండల కేంద్రానికి చెందిన కోల మధూకర్ (32) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో తనకున్న భూమితోపాటు మరో 4ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నండటంతో పంటకు పెట్టుబడి పెట్టినప్పటికి పంటనష్టం రావడంతో తనకున్న రూ.15లక్షల అప్పును ఏలా తీర్చాలని బాదపడ్తూ ఉండేవాడు. శుక్రవారం తన కూతురు పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాడు. అప్పులతో మనస్థాపానికి గురైన మధూకర్ అదే రోజు రాత్రి వ్యవసాయ బావివద్దకు నీరుపెట్టడానికి పోయి ఓ చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. భార్య సంధ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, శవాన్ని పోస్టుమార్టంను మహాబాద్ ఏరియా అస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలి

నెల్లికుదురు, మార్చి 4, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామప్రజలకు అర్‌టిసీ సేవలను అందించాలని ఈ మేరకు శనివారం తొర్రూరు డిపో మేనేజర్ పరిమళకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ......అర్టీసీ బస్సును తొర్రూరు నుండి కేసముద్రం వరకు నడిపినట్లైయితే చిన్ననాగారం గ్రామప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. అర్టీసీ సేవలను వినియోగించుకోవడానికి గ్రామప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు మద్దెల కరుణాకర్, శ్రీనివాస్, కుమార్‌రెడ్డి, వాసుదేవ్, బాలకృష్ణ, వెంకన్న, సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నెల్లికుదురు, మార్చి 4, ప్రభాతవార్త

టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మార్చి 8న సందర్భంగా నేడు జిల్లా కేంద్రంలోని టిపిటిఎఫ్ కార్యాలంలో నిర్వహించే మహిళా దినోత్సవంను విజయవంతం చేయాలని మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని ఆలేరు పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ....నేడు నిర్వహించే సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి సంధ్యచే మహిళా అభివృద్ధికి అవరోదాలు..రాజకీయ సాంస్కృతిక అదిపత్య ధోరణులు అంశంపై ప్రసంగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాద్యులు బిక్షపతి, సైదులు పాష, జయప్రకాష్, నర్సయ్య, సోమయ్య, ప్రవీణ్‌కుమార్, గోవర్ధన్, విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఉన్నత చదువులకు తొలిమెట్టు

నర్సింహులపేట, మార్చి 4, ప్రభాతవార్త



ఉన్నత చదువులకు వెళ్ళడానికి 10వ తరగతి తొలిమెట్టు లాంటిదని ఎస్సై మంగిలాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో అన్నావజ్జల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ....విద్యార్థులు శ్రద్ధతో చదువుకుని అధిక మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. అనంతరం పరిక్షలు రాయబోతున్న 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షకు కావాల్సిన సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. పరీక్షలు ప్రశాంత వాతవరణంలో ఏలాంటి వత్తిడి లేకుండా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం అనంద్‌బాబు, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాష్ కౌంటర్ దొంగ దొరికాడు

### చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**కేసముద్రం, మార్చి 4, ప్రభాతవార్త**

కేసముద్రం మండలంలోని దన్నసరి సింగిల్ విండో క్యాష్ కౌంటర్‌లో రెండు రోజుల క్రితం జరిగిన చోరీ కేసులో పోలీసులు దొంగను పట్టేసారు. చోరీ జరిగిన కొన్ని గంటల్లోనే దర్యాప్తును వేగవంతం చేసి దొంగను పట్టుకోవడంతో పాటు దోచుకున్న సొత్తును, ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సిసి కెమెరాల ఆధారంగా రంగంలోకి దిగిన పోలీసులు దొంగను పట్టుకున్న వివరాలను ఎస్ఐ రమేష్‌బాబు శనివారం విలేకరులకు వెల్లడిం చారు. దన్నసరి సింగిల్‌విండో క్యాష కౌంటర్‌లో చోరీ జరిగిన తర్వాత సిసి కెమెరాల పుటేజీలను పరిశీలించి అనుమానితులపై నిఘాపెటినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ క్రమంలో మండలంలోని ఉప్పరపల్లి గ్రామానవికి చెందిన సకినాల సాయికుమార్ ఈ చోరీకి పాల్పడినట్టుగా గుర్తించి చాకచక్యంగా అతడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుండి రూ.



97వేలు నగదు, ఒక మొబైల్‌ఫోన్, దొంగతనం చేయడానికి ఉపయోగించిన ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేషబాబు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ఏసీబీ దాడులతో ఏజెన్సీలో కలకలం ..?

- -మొన్న డీఈ, ఏఈలు .. నిన్న సర్వేయర్ పట్టుబడె
- -ఐటిడిఏలో ఓ ఇద్దరు పెద్ద తిమింగలాలపై ఏసీబీ నజర్
- -కొద్ది రోజుల్లో అటవీ శాఖ వైల్డ్‌లేఫ్‌లో పెద్ద తిమిలగం చిక్కనుందా ..?
- -ఏసీబీ కత్తికి పదును పెడితేనే ఐటిడిఏలో అవినీతి డొంక కదిలెను
- -ఈ సారి మళ్ళీ ఎవరూ ఏసీబీ వలకు చిక్కనున్నారో ..?
- -ఆర్‌డబ్ల్యూఎస్, భగీరథ పనుల్లో అవినీతి బాగోతం

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

ఉన్నటుండి ఏసీబీ అధికారులు ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న అవినీతి అధికారులు పట్టుబడటం జరుగుతంది. వరుసగా నెల వ్యవధిలోనే ఏటూరునాగారం ఏరియాలో రెండు సంఘటనలు జరగడం ఉక్కిరిబిక్కిరి చేసింది. రెవెన్యూ శాఖలో సర్వేయర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి ఏసీబీకి పట్టుబడటం ఏజెన్సీ లో కలకలం రేపింది. మునుపెన్నడూ లేని విధంగా ఐటిడిఏలోని ఇంజనీరింగ్ విభాగంపై దృష్టి పెట్టిన ఏసీబీ అధికారుల బృందం వారం రోజులుగా వెంబడించి కూపీ లాగినట్లు తెలిసింది. తమ వెంట ఏసీబీ అధికారులు వెంబడిస్తున్నారనే విషయాన్ని డీఈ, ఏఈలు పసిగట్టలేక పోయారు. 20 ఏండ్ల కిందట ఇదే ఐటిడిఏ కార్యాలయంలో పనిచేస్తున్న ఈఈ కోటిరెడ్డి అప్పట్లో ఏసీబీకి పట్టుబడిన విషయం తెలిసిందే. చాలా మోస్ట్ సీనియర్ ఇంజనీర్ ప్రతిభ తెలివి తేటలు గల అతను ప్రజాప్రతినిధులు, పాత్రికేయుల్లోను కలెక్టర్ వద్ద మంచి పేరును సంపాదించారు. అలా ఉన్న ఉద్యోగస్తుడే పట్టుబడెను. చాలా కాలానికి ఇదే ఐటిడిఏలో ఇంజనీరింగ్ అధికారులు చిక్కడం కలకలం రేపింది. నెల గడవకముందే ఏటూరునాగారం పరిధిలో రెవెన్యూ శాఖలో సర్వేయర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి చిక్కడం మరొక సంచలనం అయ్యింది. ఇదిలా ఉండగా ఐటిడిఏలో పనిచేస్తున్న పలు శాఖల అధికారుల్లో గుబులు పుట్టిస్తుంది. ఇదే కార్యాలయంలో ఇంకా అవినీతి తిమింగలాలు ఉన్నారనేది ఏసీబీ చెవిన పడింది. ఓ ఇద్దరు పెద్ద తిమింగలాలే చిక్కుతారని తెలుస్తుంది. విద్యావిభాగంలో పెద్ద తిమిగలం కాగా మరొక సబ్ డివిజనల్ అధికారిగా పనిచేస్తున్న ఉద్యోగి అతడికి చేదోడు వాదోడుగా మెదలడం సాగిస్తున్నట్లు అందినంత దండుకోవడం బహిరంగ రహస్యమైంది. ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల దగ్గర చేతికి అందినంత తీసుకుని అక్రమ డిప్యూటేషన్‌లను



ఇవ్వడం చర్చనీయాంశమైంది. ఈ విషయం పలు హై స్కూల్స్‌ల హెడ్‌మాస్టర్‌లు, టీచర్‌లు, పలు సంఘాల నాయకులు, ఐటిడిఏ పీవో దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిసింది. ఎవరూ తీసుకున్న గోతిలో వాళ్ళ పడతారన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా అటవీశాఖ వైల్డ్‌లేఫ్‌లో ఓ పెద్ద తిమింగలమే చిక్కనున్నట్లు ఏసీబీ దృష్టికి పోయినట్లు తెలిసింది. ఏసీబీ కత్తికి పదును పెడితేనే ఐటిడిఏలో అవినీతి డొంక కదిలేను అంటున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి, మంగపేట, ఏటూరునాగారం మండలంలో తాగునీరు పనులను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. తాడ్వాయి, కాటాపురం, ఇంద్రనగరం, రామారం, నార్లాపురం గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి నెలకొంది. ఏఈల, డీఈల దృష్టికి తీసుకువెళ్ళగా మండల సభలో సైతం గట్టిగానే నిలదీసారు. అయినప్పటికి ఫలితం లేకుండా పోయిందంటున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సైతం తాడ్వాయి వస్తే సర్పంచ్ సమస్యను చూపించారు. భగీరథ పనుల్లోను అవినీతి బాగోతం జరుగుతుంది. ఈ పనులను అధికారులు అసలు పట్టించుకున్న దాఖలాలు లేవని తెలిపారు.

# పశువుల ఆసుపత్రిపై పట్టింపేది ..?

- -నిర్లక్ష్యపు నీడలో సంబంధిత ఉన్నతాధికారులు
- -శిథిలావస్థకు చేరిన కాటాపురం పశువుల ఆసుపత్రి భవనం
- -వైద్యులు, సిబ్బందిని నియమించిన దాఖలాలు ఏవి ..?

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

పశువులు వ్యాధుల భారిన పడకుండా పశువుల ఆసుపత్రి భవనాలను పరిశుభ్రంగా ఉంచాలని భవనాలు పటిష్టంగా ఉంచడం, దీని కోసం ఉన్నతాధికారులు చర్యలు చేపట్టడం కరువైందని అంటున్నారు. ఈ క్రమంలో తాడ్వాయి మండలంలోని కాటాపురం పశువుల ఆసుపత్రి భవనంపై పట్టింపేదని పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. 80 సంవత్సరాల క్రితం నిర్మించిన పశువుల ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరుకుని కూలిపోయింది. ఇదిలా ఉండగా ఈ ఆసుపత్రి పశువులకు వైద్యం చేసేందుకు డాక్టర్‌లను, సిబ్బందిని నియమించిన దాఖలాలు లేవు. వ్యాధులు సోకితే పశువుల ప్రాణాలు గాలిలో కలవాల్సిందే. కాటాపురం ఏరియాలో గోపాల మిత్రనే పెద్దదిక్కుగా మారాడు. వ్యాధుల భారిన పడి పశువులు చాలా గ్రామాలలో మృత్యువాత పడిన దాఖలాలు ఉన్నాయి. ఈ విషయాన్ని మండల సభలో, గ్రామసభలో అధికారుల దృష్టికి తెచ్చారు. పశువుల ఆసుపత్రి భవన నిర్మాణంపై పట్టించుకున్న దాఖలాలు కరువయ్యాయని అంటున్నారు. ఉన్నతాధికారులు మాత్రం నిర్లక్ష్యం నీడలో పట్టించుకోవడం లేదంటున్నారు. కాటాపురం పరిధిలో 8 గ్రామపంచాయతీలు, వీటి పరిధిలో 18 గ్రామాలు ఉన్నాయి. వందలాది పశువులు, యజమానుల ఇండ్లలో



ఉన్న పశువులకు వ్యాధులు సోకితే మృత్యువాత పడాల్సిందేనని అంటున్నారు. కాటాపురం ఏరియాలో పశువులకు వ్యాధులు సోకితే గోపాల మిత్రనే పెద్ద దిక్కు అయ్యాడని, తాత్కాలికంగా వైద్యం చేసి పశువులను వ్యాధుల భారిన పడకుండా కాపాడుతున్నాడు. ఈ విషయం అందరికి తెలిసినప్పటికి ఎవ్వరూ పట్టించుకోకపోవడం విడ్డూరంగాఉందంటున్నారు. ఇప్పటకైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఆసుపత్రి భవనం, వైద్యులు, సిబ్బందిని నియమించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

### గడ్డివామి దగ్ధం

**కేసముద్రం, మార్చి 4, ప్రభాతవార్త**



అగ్నిప్రమాదంలో గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కంకల దేవేందర్ తాను సాగుచేసిన పొలానికి సంబంధించిన ఐదెకరాల గడ్డిని పశు గ్రాసం కోసం నిల్వ చేసి ఉంచాడు. కాగా శనివారం ప్రమాదవశాత్తు గడ్డివామికి నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమైంది. మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని భాధిత రైతు విలపిస్తు తెలిపాడు.

### కేసముద్రం నుండి బస్సులు నడపండి



**కేసముద్రం, మార్చి 4, ప్రభాతవార్త**

కేసముద్రం నుండి గూడూరు, తొర్రూరు పట్టణాలకు ఆర్టీసి బస్సులు నడిపించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేసారు. ఈ మేరకు శనివారం ఎంసిపిఐయు ఆధ్వర్యంలో మహబూబాబాద్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కేసముద్రం నుండి గూడూరు, తొర్రూరు ప్రాంతాలకు ప్రభుత్వం కోట్లాది నిధులు వెచ్చించి నిరి ్మంచిన రోడ్లు అనుకూలంగా ఉన్నప ్పటికీ ఈ మార్గాల్లో ఆర్టీసి బస్సులు నడపకపోవడం విచారకరమన్నారు. గతంలో కూడా పలుమార్లు తమ పార్టీ ఆధర్యంలో ఆర్టీసి అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా గూడూరు, తొర్రూరు ప్రాంతాలకు బస్సులు నడపాలని, నడిపించేంతవరకు తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూనేఉంటామని అన్నారు. ఈ కార్యక్రమలో పార్టీ నాయకులు జాటోతు బిచ్చా, డి రమేష్ పాల్గొన్నారు.

### అడవిమాంసం తరలిస్తున్న ఇద్దరిపై కేసు

**గూడూరు, మార్చి 4, ప్రభాతవార్త**

ద్విచక్రవాహన ంపై అడవిమాంసం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు గూడూరు రెంజిలోని భూపతిపేట డిఆర్ఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈనెల 3న సాయంత్రం కొత్తగూడ మండలం కోనాపురం నుండి ద్విచక్రవాహనంపై అడవి మాంసం తరలిస్తున్న వారిని భూపతిపేట చెక్‌పోస్టు వద్ద పట్టుకొని గూడూరు అటవీ కార్యాలయానికి తరలించడం జరిగిందని, అడవిమాంసం తరలిస్తున్నవారిలో కోనాపురం గ్రామానికి చెందిన గొట్టి అశోక్, కేసముద్రం మండలం ధనసరి గ్రామానికి చెందిన కోసాని శ్రీనాథ్ ఉన్నారని, శనివారం వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుదాం

## మహిళా స్ఫూర్తి నింపే వారికి అవార్డుల ప్రదానం

## కాకతీయుల గడ్డపై రాణి రుద్రమ్మలకు సన్మానం చేయడం సంతోషకరం

## మంత్రి సత్యవతిరాథోడ్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలోని రాష్ట్ర కార్యాలయంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆధ్వర్యంలో మహిళా అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గిరిజన స్త్రీ, శిశు సంరక్షణ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ సంవత్సరం వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో గల ఆడిటోరియంలో జరుపుకోవడం సంతోషకరంగా ఉందని అందరు బాధ్యతగా ప్రణాళిక ప్రకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాముఖ్యత గల పట్టణంగా వరంగల్‌కి పేరు ఉందని, కాకతీయుల గడ్డ కాళాకారులకు నిలయం కాబట్టి రాణి రుద్రమలకు ఘనంగా సన్మానించాలని అన్నారు. అనేక రంగాలలో ప్రముఖులను గుర్తించేందుకు ఒక కమిటీని నియమించాలని, ప్రతిభ గల వారిని గుర్తించి వెలికి తీసి మహిళల్లో స్ఫూర్తి నింపే వారిని ఎంపిక చేసి అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఒక లక్ష రూపాయల పారితోషికం, సన్మానప్రతం, షీల్డ్ శాలువాతో సన్మానించడం జరుగుతుందన్నారు. జిల్లాకు సంబంధించిన ఉన్నతాధికారులు అవార్డులు తీసుకొని అన్నారని, ఇప్పుడు కూడా జిల్లాకు సంబంధించిన ముఖ్యలను సన్మానించాల్సిన బాధ్యత మనకు ఉందన్నారు. ప్రోటోకాల్ పాటించాలని, ఎవరు కూడా మిస్ కాకుండా సర్పంచి నుండి మొదలుకొని మంత్రి వరకు అందరిని సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించాలని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కమీషన్ మెంబర్లు, ఎవరు కూడా మిస్‌కాకుండా చూసుకోవాలన్నారు. వీరితో పాటు మహిళా జర్నలిస్టులు డాక్టర్లు వివిధ శాఖల్లో పని చేసిన అధికారులకు గుర్తింపు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జడ్పి చైర్మన్ సుధీర్‌కుమార్, మేయర్ గుండు సుధారాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ కమీషనర్ భారతి, హోలి కేరి, సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ దీపికారెడ్డి, హనుమకొండ కలెక్టర్ సిక్తపట్నాయక్, వరంగల్ కలెక్టర్ గోపి, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్య, జేజీ లక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలి..

## సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ దివాకర



**మల్హర్‌రావు, మార్చి 4, ప్రభాతవార్త**
మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని వేసవి కాలంలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు అధ్యక్షతన భగీరథ, ఆర్‌డబ్ల్యుఎస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వేసవికాలంలో మంచినీటి సమస్యపై ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈవేసవిలో ఏగ్రామంలో కూడా నీటి ఎద్దడి రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. భగీరథ లీకేజీలు ఉన్న పైప్‌లైన్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు భగీరథ నల్లా నీరు అందని తాడిచర్ల మన్నెగూడెం కాలనీని సందర్శించారు. భగీరథ నీరు అందేలా సత్వరమే చర్యలు చేపట్టాలని భగీరథ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ ఈఈ, డిఈలు, ఏపిఓ, సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, రాజు నాయక్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం రోజున మహిళలకు వడ్డీలేని రుణాలు

## -వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి హరీష్‌రావు

**మహబూబాబాద్,మార్చి04,ప్రభాతవార్త:**
మహిళా దినోత్సవం రోజున మహిళలకు 650కోట్ల వడ్డీలేని రుణాలను అందించనున్నట్లు రాష్ట్ర ఆర్థిక,వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైద్రాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లితో కలసి జిల్లా కలెక్టర్‌లతో కంటివెలుగు, సీపిఆర్, ఆరోగ్య మహిళ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ.. కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. ఇటీవలె సోషల్‌మీడియాలో వచ్చిన ఆకస్మాత్ గుండె నొప్పితో కిందపడిపోయే వాళ్లను రక్షింపజేసే ప్రక్రియను చూడగలిగామని, దానిని దృష్టిలో పెట్టుకొని సిపిఆర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాకు ఐదుగురు మాస్టర్ ట్రైనీలను శిక్షణ ఇప్పించి పంపించడం జరిగిందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవాన్ని ప్రతి నియోకవర్గంలో పెద్దఎత్తున నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచడమే కాకుండా సాధారణ ప్రసవాలు జరిగేవిధంగా చర్యలు తీసుకున్న వైద్యులను అభినందించారు. త్వరలో అభయహస్తం కూడా ఇస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పి శరత్‌చంద్రపవార్, అదనపు కలెక్టర్ డేవిడ్, ట్రైనీ కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, కమీషనర్‌లు పాల్గొన్నారు.



# సంపద పెంచండి... ఇతరులకు పంచండి

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలి

## ప్రకృతిని ప్రేమించడి అది మిమ్మల్ని ప్రేమిస్తుంది

## మమ్మీ డాడీ సంస్కృతి మనది కాదు

## భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయకుడు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
మాతృబాష కళ్ళలాంటిదని ఇంట్లీషు బాష కళ్లద్దాల లాంటిదని ఇంగ్లీష్ ఒక బాష మాత్రమే కానీ సంస్కృతి కాదని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హనుమకొండ జిల్లాలోని నయీమ్‌నగర్‌లోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో శనివారం 11వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అవలంభించిందని పోటీ పరీక్షల్లో ఆయా రాష్ట్రాల మాతృ బాషలోనే పరీక్ష రాసి వెసులుబాటు కల్పించిందని ఆయన సూచించారు. దేశంలో ఎన్ని కులాలు, మతాలు ఉన్న మనమంతా భారతీయులమే అన్న విషయాన్ని యువత మరిచిపోవద్దని ఆయన సూచించారు. టెక్నాలజీలో భారత్ ముందుకు వెళుతుంది. ఆ దిశగా యువత నూతన జాతీయ విద్యా విధానంపై దృష్టి సారిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఇష్టమైన పనిలో కష్టపడితే నష్టం లేదనీ ఇష్టంలేని పనిలో సమయాన్ని వృదా చేసుకుంటే జీవితంలో ఎంతో కోల్పోతామని అన్నారు. చదువుతున్న దేశాలలో పోలిస్తే భారత్ ఎంతో ముందంజలో ఉందని దానికి అనుగణంగానే మనం మేదస్సుకు పదును పెట్టి ఊటి ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో మరింత వృద్ధి చెందచ్చు అని ఆయన తెలిపారు. దీనిలో భాగంగానే భారత్ ముందుకు వెళ్తుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. నాలుగో అభిశృద్ధి చెందిన దేశంగా మారబోతుందని తెలిపారు. విద్యాలయాల్లో తరగతి గది వరకే విద్య పరిమితి కాకుండా విద్య పరిణితి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎల్‌ఇటీ డైరెక్టర్ ఎన్వి రమణరావు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, కళాశాల చైర్మన్ పురుషోత్తంరెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏడువేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలి... మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, మార్చి4 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం, సీఎంకేసీఆర్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను 7వేల కోట్ల రూపాయల ఖర్చుతో మూడు విడతలుగా ఆధునీకరిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని వావిలాల గ్రామ ప్రాథమిక పాఠశాలలో 25లక్షల 9వేలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు పలు మరమ్మతులు, విద్యుదీకరణ, మంచినీరు, ప్రహరీగోడ, వంటగది, పాఠశాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేసిన పనులను మంత్రి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంకేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలనుప్రైవేట్ స్కూల్స్ కంటే గొప్పగా తీర్చిదిద్దుతున్నారని, సీఎం మంచి సీఎం కానీ కేంద్ర ప్రభుత్వమే ప్రజలకు కీడు చేస్తుందని, నిత్యావసర ధరలు పెట్రోల్, డీజిల్ ధరలను చివరకు గ్యాస్ ధరలను కూడా పెంచిందని, కేసీఆర్ మేలు చేస్తుంటే బీజేపీ దేశాన్ని నాశనం చేస్తుందన్నారు. ఇంకా బీజేపీ గొప్పలు చెబుతున్నారని, ప్రజలు ఏం జరుగుతున్నదో తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు తల్లిదండ్రులు తమ పిల్లలను పంపించాలని, ప్రభుత్వ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో చదువులు చెబుతున్నారని ఆయన తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, సకల సదుపాయాలు కల్పిస్తున్నామని, తల్లిదంరడులు తమ పిల్లలకు ప్రతీరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. అలాగే పిల్లల ముందు మద్యం, సిగరేట్, టీవీచూడటం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలని తెలిపారు. పిల్లలు ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు వారిమీద నిఘా పెట్టండని, మంచి భవిష్యత్ గల పిల్లలను తయారుచేయడం మన బాధ్యతగా గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఈవో రాము, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ గంట పద్మ భాస్కర్, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మదార్, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటారవీందర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నవీన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎస్ఎంసీ చైర్మన్‌లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



